RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

తెలంగాణ తల్లి

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :210 శుక్రవారం , నవంబర్ 21, 2025, పేజీలు -20 వెల :5/-

## మానేరు రివర్‌ఫ్రంట్ అవినీతిపై విచారణ చేపట్టాలి



సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న చాడ వెంకటరెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కరీంనగర్‌లోని మానేరు రివర్ ఫ్రంట్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ శాసన సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వితిన పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రివర్ ఫ్రంట్ నిర్మాణానికి 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. అందులో టూరిజం శాఖ మిగతా2లో

## దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

### కేంద్రమంత్రికి సిఎం రేవంత్ సూచన
### పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందనిముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం -మిగతా2లో



## తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

### తిరుచానూరులో పద్మవాతి అమ్మవారి దర్శనం
### నేడు శ్రీవారిని దర్శించుకోనున్న ముర్ము

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాది కారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి -మిగతా2లో

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్

### ఫార్ములా -కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. 2లో



## ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

### శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. గురువారం శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి -మిగతా2లో

## కెటిఆర్‌పై అక్రమ కేసులు రేవంత్ లక్ష్యం

- రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం -2లో

## సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

### -ముందే దాచుకున్న అండాలతో ఎప్పుడైన గర్భం
### -ఉపాసనా కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే...ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌నుఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లూయన్సెర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. -మిగతా2లో

## బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

- 27మంది మంత్రులు కూడా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్
- హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో -మిగతా2లో



## జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో కీలక పరిణామాం

### ఫైల్స్ విడుదల బిల్లుపై అధ్యక్షుడు ట్రంప్ సంతకం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గతంలో అగ్రరాజ్యం అమెరికాను కుదిపేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కీలక ఫైల్స్ విడుదలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ ద్వారా వెల్లడించిన ట్రంప్.. ఈ సందర్భంగా డెమొక్రాట్లపై పలు ఆరోపణలు చేశారు. 'లైంగిక నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో డెమొక్రాట్లకు ఉన్న అనుబంధాల గురించి త్వరలోనే బయటపడవచ్చు. ఎందుకంటే నేను ఆ కేసుకు సంబంధించిన బిల్లుపై సంతకం చేశానని ట్రంప్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి బాలికలు, -మిగతా2లో

## రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జై కిసాన్ జై జవాన్ రైతులు రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. పట్టణ కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణలో రూ.92.80 లక్షల వ్యయంతో కాంప్లెక్స్ నిర్మాణ కార్యక్రమాలకు మంత్రి సీతక్క తోపాటు ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, ఎంపి సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,వివిధ ప్రజా ప్రతినిధులతో కలసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మార్కెటింగ్ కమిటీ కాంప్లెక్స్‌లో 11 షాపులు, -మిగతా2లో

## గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం

### గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం
### సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం -మిగతా2లో

## రైల్వే ప్రయాణికుడికి తృటిలో తప్పిన ప్రమాదం..




**తెలంగాణ పత్రికప్రతినిధి:** రైల్వే ప్రయాణికులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులు నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తుంటారు. అయితే, ఈ హితవచనాలను కొందరు పెడచెవిన పెట్టి ఇబ్బందుల్లో పడుతుంటారు. తాజాగా కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఓ ప్రయాణికుడు కదిలే రైలు నుంచి దిగేందుకు ప్రయత్నించి చిక్కుల్లో పడ్డాడు. అయితే, ఓ ఆర్‌ఫీఎఫ్ కానిస్టేబుల్ వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది . -మిగతా2లో

## మానేరు రివర్‌ఫ్రంట్ అవినీతిపై విచారణ చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి: అందులో టూరిజం శాఖ 100 కోట్లు, నీటి పారుదల శాఖ 100 కోట్లు విడుదల చేసిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మానేరు రివర్ ఫ్రంట్ పనుల నిర్మాణాన్ని చేపట్టిందని, బీఆర్ఎస్ నాయకుల అనుచరులకు అప్పగించారని తెలిపారు. వారు పనులు పూర్తి చేయలేదన్నారు. చేసిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించాయన్నారు. కొంత మేర బిల్లులు చెల్లించినప్పటికీ నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. రివర్‌ఫ్రంట్ పరిధిలో నాణ్యత లేకుండా చెక్ డ్యాంలు నిర్మిస్తే అవి వర్షాకాలంలో కొట్టుకుపోయాయని తెలిపారు. రివర్ ఫ్రంట్ పనుల్లో అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సీఎంను కోరారు.

## దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

-మొదటిపేజీ తరువాయి: పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

-మొదటిపేజీ తరువాయి: తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

## బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి: గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.ం

## జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో కీలక పరిణామాం

-మొదటిపేజీ తరువాయి: పేద, మధ్య తరగతి బాలికలు, యువతలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ డబ్బు ఆశ చూపించి ఇళ్లకు రప్పించి పలు అఘాయిత్యాలకు పాల్పడేవాడని అతడిపై ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు నిజమని తేలడంతో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే 2019లో అనుమానాస్పద స్థితిలో ఎప్‌స్టీన్ మరణించాడు. ఈ సెక్స్ కుంభకోణంలో ఎప్‌స్టీన్‌తో పాటు అమెరికాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయి.తన పరపతి పెంచుకోవడం కోసం జెఫ్రీ ఏళ్ల తరబడి టీనేజ్ అమ్మాయిలను ఎరగా వేశాడు. 2002-2005 మధ్య కాలంలో మైనర్ బాలికలను, యువతులకు డబ్బు ఆశ చూపించి తన మాన్‌హట్టన్ భవనం, పామ్ బీచ్ ఎస్టేట్, ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలతో 2019 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. ఇక అదే ఏడాది ఆగస్టు 10న మాన్‌హట్టన్ జైలు గదిలో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన సన్నిహితుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా, మాజీ అధ్యక్షులు, రాజకీయ, వ్యాపార వేత్తలు కూడా ఉన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. దీంతో ఎప్‌స్టీన్‌కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికా న్యాయశాఖ ఆదేశాలు ఇవ్వడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల బిల్లును మంగళవారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురాగా.. 427-1 ఓట్లతో ఆమోదం లభించింది. తర్వాత సెనెట్‌లో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించడంతో.. తాజాగా ట్రంప్ దానిపై సంతకం చేశారు. ఇక ఈ జాబితాలో పలువురి రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, బిజినెస్ అండ్ టెక్ టైకూన్స్, సినిమా వాళ్ల పేర్లు తెరపైకి వచ్చాయి.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్

-మొదటిపేజీ తరువాయి: ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ భరించింది.

## ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

-మొదటిపేజీ తరువాయి: జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఏ కి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో ముష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

## కెటిఆర్‌పై అక్రమ కేసులు రేవంత్ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి: కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారు. కేటీఆర్‌కు అండగా ఉంటాం అని హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తుండటం దుర్మార్గం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం.స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

## సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

-మొదటిపేజీ తరువాయి: ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండింటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాద పూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన వల్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఓ ప్రముఖ గైనకాలజిస్ట్ స్పందిస్తూ .. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళ్లు ఎగ్ ఫ్రీజింగ్ గురించి సలహా ఇవ్వడం సులువే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి చివరకు విజయవంతంగా గర్భం దాల్చేం అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.

## గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు. శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశిరచింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# పేదలకు అన్నదానం కోసం దాతలు ముందుకు రావాలి: జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 20:

న్యూ బోయినపల్లి బాపూజీ నగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద అమావాస్య సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ఆలయల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు.. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా బాపూజీనగర్ నల్లపోచమ్మ





ఆలయకమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్ మాట్లాడుతూ భావన కాలనికి చెందిన పి.అనూజిత తమ భర్త నర్సింహారావు జ్ఞాపకార్ధం అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు అజిత్, పుట్టి నర్సింహా, ప్రేమ్ ముదిరాజ్ ,రామరావు, కరణ్ సింగ్, శ్రీకాంత్ ,సాయిబాబా యాదవ్, మారుతీ గౌడ్, అరుణ్ యాదవ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

# ఈటల వర్సెస్ బండి – బీజేపీలో బ్లాస్ట్ తప్పదు..!!

**-హిందూత్వాన్ని వదులుకుంటే..తాను లేనట్లేనని బండి సంజయ్..**

**-మత రాజకీయాలు మంచివి కావు.**

**.ఈటల రాజేందర్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 20:

తెలంగాణ బీజేపీలో జూబ్లీహిల్స్ ఓటమి మరో చిచ్చు పెట్టే సూచనలు కనిపిస్తున్నాయి.జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి డిపాజిట్ కూడా కోల్పోయి ఘోర పరాజయం చవిచూశాడు.ఈ ఓటమి వెనుక పార్టీలోని అంతర్గత విభేదాలు,సమన్వయ లోపం ప్రధాన కారణాలుగా నిలిచాయి.ముఖ్యంగా మాజీ మంత్రి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, కార్యకర్తలుమధ్యమాటలయుద్ధం,మత రాజకీయాలపై విమర్శలు పార్టీ శ్రేణుల్లో కలవరాన్ని రేపాయి. ఈటల 'డివిజన్‌పాలిటిక్స్‌మానుకోవాలి'అనిబండిసంజయ్‌కు సలహాలిస్తున్నారు.హిందూత్వాన్నివదులుకుంటే..తాను లేనట్లేననిబండిసంజయ్‌భావోద్వేగానికిగురవుతున్నారు

**.జూబ్లీహిల్స్ పరాభవానికి కారణం ఎవరు..?**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నియోజకవర్గంలో భాగం అయిన జూబ్లీహిల్స్ లో ఓటమి పార్టీకి తీవ్ర షాక్‌గా మారింది.ఎన్నికల ప్రక్రియలోనే కాకుండా,అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు అన్నీ కిషన్ రెడ్డే బాధ్యత తీసుకున్నారు. అయితే ప్రచారంలో పెద్దగా ఎవరూ కనిపించలేదు.రాష్ట్ర నాయకత్వం, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల ప్రచారానికి రాలేదు. సమన్వయ లోపం ఓటమికి దారితీసిందని ఆ పార్టీ నేతలు విశ్లేషించుకుంటున్నారు. ఈ ఓటమి వెనుక బీజేపీలోనిఅంతర్గత విభేదాలు ప్రధాన కారణంగా నిలిచాయి. పార్టీలో 'డివిజన్ పాలిటిక్స్' జరుగుతున్నట్టు టాక్ నడుస్తోంది, ఇది తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడాన్ని మరింత కష్టతరం చేస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.



**బీజేపీ పాలసీనే తప్పు పడుతున్న ఈటల..!!**

మత రాజకీయాలు తెలంగాణలో నడవవని మాజీ మంత్రి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు సంచలనం రేపాయి.“మత రాజకీయాలు మంచివి కావు, అవి ఎక్కువ కాలం నిలబడలేవు. అదికూడా తెలంగాణలో అస్సలు నడవవు. డివిజన్ పాలిటిక్స్, మత రాజకీయాలు చేయడం నేతలు మానుకోవాలి” అని ఈటల స్పష్టం చేశారు. ఈటల వ్యాఖ్యలు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించినవని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జూబ్లీహిల్స్ ప్రచారంలో బండి సంజయ్ మత రాజకీయాలే చేశారు. అయితే ఎవరేం అన్నా తాను హిందూ సనాతన ధర్మ రక్షణ కోసమే పనిచేస్తానని.. హిందూత్వంను వదిలేస్తే తానులేనట్లేనని చెబుతున్నారు. ఇరువురికి వివాదాలున్నాయి. అందుకే ఇది పార్టీలో ప్రచ్ఛన్న యుద్ధంగా మారింది.

**ఈ మాటల యుద్ధం బీజేపీని ఎక్కడికి తీసుకెళ్తుంది..?**

పార్టీలోని ఈ అంతర్గత విభేదాలు తెలంగాణలో బీజేపీ బలాన్ని మరింత బలహీనపరుస్తాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ వంటి అర్బన్ సీటులోనే డిపాజిట్ కోల్పోవడం, పార్టీ కార్యకర్తల్లో నిరాశను మరింత పెంచుతోంది. రామచంద్రరావును అధ్యక్షుడిగా పెట్టినా.. పెద్దగా పరిస్థితుల్లో మార్పు రావడంలేదు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే బీజేపీ తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీకి బలహీన ప్రత్యర్థిగా మిగిలి పోవచ్చునని అంటున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు ఎవరి దారిలో వారు వెళ్తున్నారు. పార్టీని ఏకతాటిపైకి ఉంచే నాయకత్వం కూడా లేకుండా పోయింది.పార్టీ ఐక్యత అనేది లేకుండా పోయింది. ఇలా ఎంత కాలమన్న ఆవేదన ఎక్కువ మందిలో కనిపిస్తోంది..

# విద్యార్థుల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

బోధన్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 20:

బోధన్ పట్టణంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు జూనియర్ కాలేజీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలి గా వచ్చి ధర్నా నిర్వహించి, నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడాడుతు ఎదైతే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు అలాగే పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితలతో చెలగటం అడుతున్నారాని మరియు ప్రైవేట్ కాలేజీల్లో ఇంటర్ పూర్తి అయిన తర్వాత వారి యొక్క సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి వచ్చింది అటు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ ను విడుదల చేయకపోవడం ముఖ్య కారణం మరియు విద్యార్థులు డబ్బులు కట్టలేని పరిస్థితి వచ్చింది.కావున చెదువు కోలేక మద్యలోనే ఆపేస్తా వున్నారు ఇప్పటి వరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవటం సిగ్గు చేటు అని ఆయన అన్నారు. లేని యెడల రానున్న రోజుల్లో ఎమ్మెల్యే లు మంత్రులు రోడ్ ల పైనా ఎలా తిరుగుతారో మేము చూస్తాం అని ఆయన అన్నారు ఎక్కడిక్కడ వారి కన్వాయిలను అడ్డుకుంటమ్ అలాగే రానున్నా రోజుల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలలో విద్యార్థుల పవర్ ఏంటో చూపిస్తాం అని ఆయన అన్నారు. అలాగే ముఖ్యంగా విద్యార్థులకు చెదువుకు దూరం చేస్తా వున్నారు,విద్యార్థులు చదువుకుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తరని వారి యొక్క బయం అని ఆయన అన్నారు అలాగే ఎమ్మెల్యే లు ఎటైనా వెళితే వారికి పెద్ద ఎత్తున స్వాగతం పలకడం వంటివి చేస్తున్నారు కానీ విద్యార్థులకు మాత్రం పెండింగ్ లో వున్నా బాకాయిలు మాత్రం విడుదల చేస్తాలేరని, 6 గ్యారంటీ లు అని ప్రజలను మోసం చేసారు దొంగ హామీల పేరుతో ప్రజలకు మరియు నిరుద్యోగ యువకులకు విద్యార్థులకు అందరిని మోసం చేస్తున్నారు.అని ఆయన అన్నారు



ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించి పెండింగ్ లో వున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు,ఈ కార్యక్రమం లో డివిజన్ కార్యదర్శి నిఖిల్, బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, విశాల్ ,నవదీప్ ,మహేష్, సాయి కృష్ణ, సాయి చరణ్, విఘ్నేష్, మణి, దాదాపు వంద విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో పంటల కొనుగోళ్లపై విస్తృత సమీక్ష - కలెక్టర్ ప్రావీణ్య సూచనలు

సంగారెడ్డి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

2025-26 సీజన్‌లో పత్తి, ధాన్యం తదితర పంటల కొనుగోళ్లను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖలతో విడివిడిగా సమీక్షలు నిర్వహించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశాల్లో పౌరసరఫరాల శాఖ , సహకారశాఖ, వ్యవసాయ, మార్కెటింగ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 2025%-%26 సీజన్ పత్తి సాగు, దిగుబడిపై సమగ్ర అంచనా ప్రకారం, పత్తి కొనుగోలు సజావుగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు మార్కెటింగ్ యార్డుల పరిధిలోని 24 జిన్నింగ్ మిల్లుల నుండి సీసీఐ ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. పత్తి అమ్మకానికి ఆధార్ ప్రామాణికత తప్పనిసరి అని, చెల్లింపులు రైతుల ఆధార్‌తో అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాలలోనే జమ అవుతాయని తెలిపారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి యంత్రాలు, వసతులు, భద్రత ప్రమాణాలు సరిగా ఉన్నాయో లీగల్ మెట్రాలజీ శాఖ పర్యవేక్షణలో పరిశీలించాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు మిల్లులను సందర్శించి భద్రత సూచనలు ఇవ్వాలని సూచించారు. రైతుల కోసం తాగునీరు, కనీస వసతులు కల్పించడమే కాకుండా, టోకెన్ సిస్టమ్ అమలు చేసి కొనుగోలు వ్యవస్థను క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. అంతేకాక, రైతులు కిసాన్ కంపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసి నిర్ణీత సమయానికి పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.2025-26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు



సంబంధించిన ఏర్పాట్లను కూడా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలు, ప్యాడి క్లీనర్లు, తార్పాలిన్లు, మాచర్ మిషన్లు, గన్ని సంచులు, లారీలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గోనెసంచులను రైతులకు నేరుగా ఇవ్వకుండా, కొలత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పిపిసి సెంటర్ ఇన్‌చార్జ్‌లు కొనుగోలు వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే స్వీకరించి ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటాచ్మెంట్‌లో ఉన్న నిర్దిష్ట రైస్ మిల్లర్లకే PPC సెంటర్ నిర్వాహకులు ధాన్యం పంపాలన్నారు. జిల్లాలో ఇప్పటికే సోయా చిక్కుడు - 7, మొక్కజొన్న - 9 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అన్ని పంటల కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.



రైతులకు ఇబ్బందుల్లేకుండా పంటల కొనుగోళ్లు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు . భూసేకరణ పనులు వేగవంతం చేయాలి – రెవెన్యూ శాఖ పై దృష్టి రీజినల్ రింగ్ రోడ్ (RRR), రోడ్ ఓవర్ బ్రిడ్జులు (ROBs), నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్ (NIMZ) వంటి కీలక ప్రాజెక్టుల భూసేకరణపై కూడా కలెక్టర్ సమీక్షించారు. భూసేకరణలో ప్రజల హక్కులు కాపాడుకునేలా , రైతులకు న్యాయం జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని, మరోవైపు అభివృద్ధి ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. విక్రయ విలువలను ఆధారంగా పరిగణించి భూసేకరణను న్యాయంగా పూర్తి చేయాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ బాల సరోజ ,డి ఏం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ ,సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ , జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా , నిమ్జ్ ప్రత్యేక అధికారిని విశాలాక్షి ,మార్కెటింగ్ శాఖ అధికారులు , సంబంధితశాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 20




జగిత్యాల కోర్టుకు ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు,2022లో మల్యాల రహదారి దిగ్బంధం కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్,సురుగు శ్రీనివాస్,బొల్లె అనిల్,నలువాల వినోద్ లపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేయగా,ఆ కేసు విచారణలో భాగంగా గురువారం కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుదాం

**-సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల.**




హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.20

కోహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం పోస్టర్‌ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ బాల కార్మిక చట్టాలు బాలల హక్కుల చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని ఆయనే కోరారు పిల్లలు వారి హక్కులను తెలుసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరం కృషి చేద్దామని పేర్కొన్నారు చిన్నారి బాలలకు సమాచారాన్ని పంచుకోడాన్ని పరస్పర అవగాహన పెంచుకోవడానికి ప్రోత్సహించేందుకు అందరం కృషి చేద్దామని ఆయన అన్నారు నేటి బాలులే రేపటి బావి భారత పౌరులని ఆయన పేర్కొన్నారు బాలల చే ఎవరైనా పని చేపించినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని ఆయన కోరారు చిన్నారి బాలల వారి హక్కులను కాల రాయకూడదని అన్నారు వారికోసం స్వచ్ఛమైన వాతావరణంలో వారికి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు చిన్నారి బాలబాలికలను తల్లిదండ్రులు విద్య అందించేందుకు ప్రోత్సహించాలని పేర్కొన్నారు మా బాలల హక్కుల ప్రజావేదిక గత రెండు దశాబ్దాలుగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నిర్మూలన కోసం బాలల హక్కుల కోసం నిరంతరంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు తెలంగాణ బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని ఆయన కోరార చిన్నారి బాలబాలికలు భవిష్యత్ తరాలకు ఆదర్శం నిలిచేందుకు శ్రమించాలని అన్నారు చిన్నారి బాలబాలికలు చిన్ననాటి నుండి పట్టుదల విద్య పైన దృష్టి పెట్టి విజ్ఞానాన్ని పెంచుకోవాలని మహనీయుల పుస్తక పఠన చేయాలని ఆయన కోరారు చిన్నారులు తల్లిదండ్రుల కోసం కలం నిజం చేసేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిరంతరంగా శ్రమించాలని ఆయన పేర్కొన్నారు నవంబర్ మాసం అంటేనే బాలలకు పండుగ రోజే లే చిన్నారి బాలబాలికలతో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం వేడుకలు సామాజికవేత్త బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ చిన్నాలతో పంచుకున్నారు చిన్నారుల హక్కుల కోసం పనిచేస్తున్నామని అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహిముద్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ గాజుల వెంకటేశ్వర్లు బాలల హక్కుల ప్రజా వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బైరి చంద్రశేఖర్ చిన్నారి బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బెల్ట్ షాపులను తక్షణమే ఎత్తివేయాలని గ్రామస్తుల డిమాండ్

వాంకిడి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-




వాంకిడి మండలంలోని దాబా, సవాతీ, దొడ్డిగూడ, చిచ్చుపల్లి గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే ఎత్తివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. యువత మద్యానికి బానిసై కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధిత గ్రామాల ప్రజలు, మహిళలు కలిసి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారిని కలిశారు. బెల్ట్ షాపులను నిర్మూలించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రజల సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని ఎక్సైజ్ అధికారి హామీ ఇచ్చినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలోభారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

**-సామాన్యుల జేబులకు మంట**

**లక్షెట్టిపేట,నవంబర్ 20,తెలంగాణ పత్రిక,ప్రత్యేక కథనం :**



స్థానిక మార్కెట్లల్లో కూరగాయల ధరలు భారీగా పెరిగి సామాన్యులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఏ కూరగాయ అడిగినా కిలోకు రూ.100 పైగా చెప్పడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల వాతావరణ మార్పులు, అతివృష్టి కారణంగా కూరగాయలు సహా ఉద్యాన పంటలకు గణనీయమైన నష్టం కలగడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్కెట్లో బీరకాయ, కాకరకాయ, గోబీ, ఫూల్ బీ, టమాటా, వంకాయ, చిక్కుడు, క్యారెట్ వంటి ముఖ్య కూరగాయలు అన్ని రూ.100 దాటడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అల్లం, పచ్చిమిర్చి ధరలు మరింత పెరిగి సామాన్యుల బడ్జెట్కు చేరని స్థాయిలో ఉన్నాయి. పచ్చిమిర్చి ధరలు ప్రత్యేకించి కుటుంబాలపై అదనపు భారంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గడం, ఆదాయం పరిమితమవడంతో ప్రజలు తమ రోజువారీ ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్నారు.మాంసం, గుడ్ల ధరలు కూడా పెరగడంతో సాధారణ కుటుంబాలు కనీసం కూరగాయలు, పప్పులతో అయినా భోజనం పెట్టుకోవడానికే కష్టాలు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో "మేమేం తిని బతకాలి...?" అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలోకి రావడానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కూరగాయల ధరలను సామాన్యుల ఆదాయానికి అందుబాటులో ఉంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలి

**-కేవిపిఎస్ మండల అధ్యక్షుడు వద్లూరి నాగేష్**

**వాంకిడి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో శ్రావణి హత్య కేసుకు న్యాయం కోరుతూ కేవిపిఎస్ ఆధ్వర్యంలో గురువారం చలో కలెక్టరేట్ కరపత్రాలు ఆవిష్కరించారు. కేవిపిఎస్ మండల అధ్యక్షుడు వద్లూరి నాగేష్ మాట్లాడుతూ... శ్రావణి హత్యను కుల దురహంకార హత్యగా పేర్కొన్నారు. దహేగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన శ్రావణి కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో వేగంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల సాగుభూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసులపై దాడులు, హత్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు పాలనాధికారి స్పందించకపోవడం విచారకరమని విమర్శించారు. బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలంటూ ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నానాజీ, ప్రదీప్, తిరుపతి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడు వెంకన్నకు తీవ్ర గాయాలు

**-జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పరామర్శ**

**దేవరుప్పుల, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):**



దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బుసిగంపల వెంకన్న గురువారం రోజువారీ వృత్తి లో భాగంగా ఉదయం 7:30 ప్రాంతంలో తాడి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు. వెంకన్నకు తీవ్ర గాయాలు కాగా, వెంటనే తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు కలిసి జనగాం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ఆసుపత్రికి తరలి వెళ్లి వెంకన్నను పరామర్శించారు. వెంకన్న భార్య విజయకు ధైర్యం చెప్పారు. ఆయన ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు లేదా హనుమకొండకు గాని తీసుకువెళ్లాలని సూచించారు. వెంకట మల్లయ్య తో పాటు మండల అధ్యక్షులు పరిధుల భాస్కర్ , కార్యదర్శి గొడుగుల ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు బాల్నే కార్తీక్,టిసిఎస్ అధ్యక్షులు సమ్మయ్య, బండమీది వెంకన్న, తీగల మురళి ,అంబటి మహేష్, బుషగంపల నరేష్ తదితరులు ఉన్నారు.

## మహిళ కాంట్రాక్ట్ ఉద్యోగం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**వాంకిడి/ ఆసిఫాబాద్,నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-**

జిల్లా కేంద్రం లోని కేజీబీవీ అసిఫాబాద్ లో మహిళ నైట్ వాచ్మెన్ పోస్టు, మరియు గర్ల్స్ హాస్టల్ టీజీ మోడల్ స్కూల్ ఆసిఫాబాద్ లో హెడ్ కుక్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని గురువారం మండల విద్యాధికారి రాథోడ్ సుభాష్ తెలిపారు.ఆసక్తి గలవారు తగు అర్హతతో ఈనెల 22.11.25 నుండి 28.11.25 లోపు కేజీబీవీ ఆసిఫాబాద్ లో దరఖాస్తు చేసుకోవాలని పదవ తరగతి మెరిట్ ఆధారంగా పోస్ట్ ను భర్తీ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలిపారు.

**అర్హతలు.**

1)10వ తరగతి పాసై ఉండాలి.
2) వయస్సు 1.7.2025 వరకు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరం లోపు ఉండాలి.
3) అసిఫాబాద్ మండల నివాసి ఉండాలి.

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి**
**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**ఆత్మకూర్: నవంబర్ 20, (తెలంగాణ పత్రిక):**



మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 100% సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున చేప పిల్లలను సరఫరా చేస్తూ 100% రాయితీపై ఇస్తున్నామన్నారు.మత్స్యకార జీవన విధానంలో పెను మార్పులు తీసుకు వస్తున్నామని, ప్రత్యక్షంగా మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికపరంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, పరోక్షంగా మన రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెరుగుతుందన్నారు.ఆత్మకూరు పెద్ద చెరువులో 7 లక్షల 35వేల పిల్లలను విడుదల చేసామన్నారు.పరకాల నియోజకవర్గం లో (227) చెరువులకు గాను మొత్తం (51.98) లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం మహిళా సంఘాలకు 60 శాతం సబ్సిడీతో మొబైల్ ఫిష్ అవుట్లేట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యశాఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ , తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పర్వతగిరిరాజు, రాధికా రాజు, కంచ రవి, అలవాల రవి, భయ్యా కుమారస్వామి, గుండెబోయిన బిక్షపతి, ఎండి కాజా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం శతాబ్దాలుగా పోరాటం ...సిపిఐ

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 20:**





భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బస్సు ప్రచార యాత్ర బుధవారం జగద్గిరిగుట్ట, గిరి నగర్, షాపూర్ నగర్ ప్రాంతాలకు చేరుకుంది. ఈ యాత్రలో భాగంగా స్థానికంగా భారీ బైక్ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావానికి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో జరిగిన సాయుధ పోరాటం వలన 3,000 గ్రామాలు విముక్తి అయ్యాయని, 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిన చారిత్రక ఘనత కమ్యూనిస్టు పార్టీదేనని పేర్కొన్నారు.
మేడ్చల్ జిల్లాలో కూడా పార్టీ నేతృత్వంలో జరిగిన భూ పోరాటాల ద్వారా వేలాది మందికి ఇండ్లస్థలాలు అందించగలిగామని, ప్రజల కోసం అధికారంలో ఉన్నా-లేకున్నా నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాసమస్యలకు పరిష్కారం చూపేది సిపిఐ మాత్రమేనని అన్నారు. గత 100 సంవత్సరాలుగా ప్రజల హక్కుల కోసం నిలబడి పోరాటం చేసి ప్రజల గుండెల్లో జీవించే పార్టీ కమ్యూనిస్ట్ పార్టీయే అని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ సమితి సభ్యుడు ఎం. యూసుఫ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గుబురుగుట్ట, మగ్దమ్ నగర్, భగత్‌సింగ్ నగర్, నారాయణరెడ్డి నగర్, లెనిన్ నగర్ వంటి అనేక కాలనీల ఏర్పాటు వెనుక సిపిఐ నాయకత్వం పాత్ర అపారమని తెలిపారు. దుండిగల్ మండలంలో 600 ఎకరాలు రైతులకు పంచడం, పేదల కోసం ఎన్నో పోరాటాలు చేయడం వంటి కార్యక్రమాలు కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో నిలిచిపోయే మైలురాళ్లని పేర్కొన్నారు. జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్ డిపో, బస్తీ దవాఖాన, నిర్మాణ కార్మికులకు 250 గజాల స్థలాల వంటి ప్రజా అవసరాలకు తగ్గట్టుగా పార్టీ నిరంతరం పోరాడుతోందని, ప్రజలు రాబోయే రోజుల్లో సిపిఐని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, హరినాథ్ రావు, శ్రీనివాస్, యేసు రత్నం, వెంకటేష్, ప్రజానాట్యమండలి నాయకులు ప్రవీణ్, బాబు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**-ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి.**
**- డిటిఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పరాంరెడ్డి**

**దేవరుప్పుల, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):**

వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దేవరుప్పుల ఉన్నత పాఠశాలలో డి టి ఎఫ్ మండల సర్వసభ్య సమావేశం జరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్ బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించక పోవడంతో రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులుఇబ్బందులు పడుతున్నారన్నారు. కె జి బి వి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందన్నారు. 5డిఏలుపెండింగులో పెట్టడం, పి ఆర్ సి నివేదికను తెప్పించుకొని అమలు చేయక పోవడం దారుణ మన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ, ఉపాధ్యాయులతో పాఠశాలల పర్యవేక్షణ బృందాల ఏర్పాటు ప్రభుత్వ విద్యా రంగానికి నష్టదాయక మన్నారు. అట్టి చర్యలను మానుకొని, తరగతికో ఉపాధ్యాయుడిని ఇచ్చి పూర్తిస్థాయి పర్యవేక్షణా ధికారులను నియమించాలన్నారు. సమావేశంలో డి టి ఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపక జ్వాల సంపాదక వర్గ సభ్యురాలు జి కళావతి, జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస చారి, మండల శాఖ బాధ్యులు జి. శంకరయ్య, ప్రతినిధులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**డిటిఎఫ్ దేవరుప్పుల మండల నూతన కమిటి**

అధ్యక్షులుగా టి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎస్. నవీన్, ఐ. అరుణోదయ కుమారి, జ్ఞానానంద కీర్తి, ప్రధాన కార్యదర్శిగా జి శంకరయ్య, కార్యదర్శులుగా ఎండి. జహంగీర్, వి. దిలీప్ రెడ్డి, కె. సోమన్న, జిల్లా కౌన్సిలర్స్ గా ఇ. రాంరెడ్డి, జి. కళావతి, ఎం. శ్రీనివాసాచారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యు. శ్రీనివాసులు, సభ్యులుగా ఎన్. నర్మద, ఎండి ఖాజా నసీరుద్దీన్ ఎన్నికయ్యారు.

# జమ్మికుంటలో ఆర్థోపెడిక్ సేవలు

**-దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అర్థోపెడిక్ సర్జన్ అందుబాటులోకి**

**హుజురాబాద్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)**





జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్, ఎస్బిఐ లైన్‌లో ఉన్న దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో త్వరలోనే ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నారని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పి. కిరణ్ గౌడ్ వెల్లడించారు. జమ్మికుంట పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో, దేశ ప్రఖ్యాత వైద్య సంస్థ కిమ్స్ ఆసుపత్రిలో పని చేసిన రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్, స్పోర్ట్స్ ఇంజురీస్, పెయిన్ మేనేజ్మెంట్ నిపుణుడు డాక్టర్ తరుణ్ సింగ్ ఈ ఆసుపత్రిలో సేవలు అందించనున్నారని ఆయన తెలిపారు. ఎంబీబీఎస్, ఎంఎస్ (ఆర్తో),కిమ్స్, ఆస్పత్రి , జాయింట్ రిప్లేస్మెంట్ స్పైన్ స్పోర్ట్స్, ఇంజురీస్, అర్హతలు కలిగి, రోబోటిక్ సర్జరీలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన డాక్టర్ తరుణ్ సింగ్ ఇప్పటికే అనేక క్లిష్టమైన కేసులను సఫలీకృతం చేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు.ఆర్థోపెడిక్ సంబంధిత చికిత్సల కోసం ఇంతవరకు ప్రజలు వరంగల్, హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఇకపై జమ్మికుంట పట్టణంలోనే అత్యాధునిక వైద్యసేవలు లభ్యమవుతాయని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. అర్త్రోస్కోపీ, జాయింట్ రీప్లేస్మెంట్, ఫ్రాక్చర్ కేర్, స్పోర్ట్స్ ఇంజురీస్,నొప్పుల చికిత్స, రోబోటిక్ సర్జరీ వంటి అన్ని రకాల సాధారణ ధరల్లో అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.

# రైతులు వరి పంట అవశేషాలు కాల్చొద్దు

**కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 20**





కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల వద్దకు వెళ్ళి పంట అవశేషాలు కాల్చకండి పంట చేలలు కాల్చడం వలన నేలకు మరియు పర్యావరణానికి తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయని తెలిపారు పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుంది భూమిలో ఉండేటటువంటి అన్ని రకాల సూక్ష్మక్రిములు, వానపాములు లాంటి రైతు నేస్తం అయినటువంటి జీవులు దహించబడతాయి దీనివలన పంటలకు మేలు చేసేటటువంటి సూక్ష్మజీవులు చనిపోతాయి మరియు భూమిలో ఉండే పోషకాలు నిరుపయోగంగా మారుతాయి, పర్యావరణం దెబ్బతింటుంది. పంట అవశేషాలకు నిప్పు పెట్టినప్పుడు చాలా రకాలుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది విద్యుత్తు సరఫరా జరిగే లైన్లో కింద పంట అవశేషాలను కాలబెట్టడం వల్ల ఎన్నో రకాల ప్రమాదాలు గతంలో జరిగి ఉన్నాయి. సారవంతమైన మృత్తిక ఏర్పడాలంటే ఎన్నో వేల సంవత్సరాల సమయం పడుతుంది. అలాంటి నేలను రైతు సోదరులు కేవలం పంటల అవశేషాలను కాల్చడం వల్ల వెంటనే మృత్తిక క్రమక్షయం జరుగుతుంది. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడం వలన వేసిన పంట ఎదుగుదల మీద ప్రభావం చూపెడుతుంది.రైతు సోదరులు పంట అవశేషాలను కాల్చకుండా పొలం లో ఎకరానికి రెండు బ్యాగుల ఎస్ ఎస్ పి వేసి వారం తర్వాత కలియ దున్నాలి మరియు వేస్ట్ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియదున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి తర్వాత పంటకి కావలసినటువంటి పోషకాలు అన్ని అందుతాయి దీని వలన రసాయనిక ఎరువుల వినియోగం చాలావరకు తగ్గించుకోవచ్చు. మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని కథలాపూర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మా శ్రీ, శేఖర్., సంధ్యారాణి,మౌనిక, హరీశ్ లుతెలిపారు.

## నీటి సంరక్షణ పై భవిష్యత్తు ఆధారపడి ఉంది : చంద్రశేఖర్, అదనపు కలెక్టర్.( స్థానిక సంస్థలు)

-నీటి సంరక్షణ కు పైలెట్ ప్రాజెక్టుగా
జిల్లాలో 10 గ్రామాలు ఎంపిక.

సంగారెడ్డి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి





నీటి సంరక్షణ, వర్షపు నీరు నిలువ, వీటిని పొదుపుగా వినియోగించడం, ఇంకుడు గుంతల నిర్మాణం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి. నీటి సంరక్షణ మీదనే భవిష్యత్తు ఆధారపడి ఉందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్లో నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా వాటర్ హెడ్ NGOs ఆధ్వర్యంలో నీటి సంరక్షణ సుస్థిరమైన నీటి భవిష్యత్తు కోసం సంఘాలను సాధికారపరచడం కార్యక్రమంలో జిల్లాలో ఎంపిక చేసిన పది గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో, ఎంపీడీవోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవజాతి మనుగడకు నీరే ప్రధాన కారణం అన్నారు ఎక్కడైతే నీరు పుష్కలంగా లభిస్తుందో ఆ ప్రాంతాలు అభివృద్ధి పరంగా ముందు వరుసలో ఉన్నాయన్నారు. తాగునీరు,సాగునీరు ప్రస్తుతం మన ప్రాంతంలో పుష్కలంగా లభిస్తున్నప్పటికీ నీటి వృధా కారణంగా నీటిని పొదుపుగా వాడుకోకపోవడం కారణంగా తగినంత నీటిని నిలువ చేయకపోవడం కారణంగా భూగర్భ జలాల అత్యధికంగా వినియోగించడం తదితర కాలంలో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడి సమస్య ఉందని సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం ప్రభుత్వం నీటి నిలువ ప్రాధాన్యతను ప్రజలకు వివరించడం కోసం వాటర్షెడ్ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి అవగాహన కల్పిస్తుంది అన్నారు. మన ఊరిలో , మన ఇంట్లో కురిసిన ప్రతి వర్షపు చినుకు మనదే, మన ఇంటి ఆవరణలో , మన ఊరి ఆవరణ భూమిలోకి ఇంకెలా చేయడం వల్ల భూగర్భ జలాలుపెరుగుతాయన్నారు .నీటి వృధాను సాధ్యమైనంత వరకు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వర్షపు నీరు ఆధారంగా చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు పెరుగుతున్నాయి అన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం వృధా నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించడం గ్రామంలోని మురుగు కాలువల నీటిని పెద్దపెద్ద ఇంకుడు గుంతలుఏర్పాటు చేసి భూమిలోకి ఇంకెలా చేయడం వల్ల భూగర్భ జలాలు పెంపొందించవచ్చున్నారు. చెరువులు, కుంటల లో నీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కొన్ని పరిశ్రమలు వర్షం పడిన సమయంలో నీటి వ్యర్థాలను చెరువులు, కుంటలు వాగులలోకి వదిలి నీటిని కలుషితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కంపెనీలను గుర్తించి పంచాయతీ కార్యదర్శి ఆ కంపెనీలకు నోటీసులు ఇవ్వడం కఠిన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంపిక చేసిన పది గ్రామాలలో ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ వసతి గృహాలు,ప్రభుత్వ కార్యాలయంలో నీటి వసతి కల్పించడం, నీటి వృధాను అరికట్టడం, ఆయా గ్రామాల ప్రజలకు నీటి పొదుపుగా వాడుకునేలా చూడడం భూగర్భ జలాల పెంపు కోసం నీటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవడం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి భవిష్యత్తులో తాగునీరు సాగునీరు కోసం ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే ఇప్పటినుంచే నీటిని సంరక్షించాలన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మల్కాపూర్, గుంతపల్లి, హరిదాస్పూర్, బాచుపల్లి, మన్సాన్పల్లి, గొల్లపల్లి, మారేపల్లి, కొండాపూర్, మహమదాపూర్ ఇతర 10 గ్రామాలను జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి నీటి సంరక్షణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ బాలరాజు, భూగర్భ జల అధికారి డా. జి. మోహన్ డిప్యూటీ డైరెక్టర్, డి పి ఓ సాయి బాబా,కార్ల్సబర్గ్ మిస్టర్ సీసీ అల్పట్ బ్రూవరీ హెడ్, గ్రౌండ్ వాటర్ వాటర్ ఎయిడ్ సునీల్ కుమార్ ,సీనియర్ టెక్నికల్ అడ్వైజర్,వాటర్ ఎయిడ్ ఆల్విన్ మనీష్ షా ,వాటర్ ఐడ్ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు ఏపీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్బంగా ప్రతియేటా ఈనాడు తెలంగాణ వారు నిర్వహించే కార్తీక దీపోత్సవం లో పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20





ఈ సంవత్సరం కూడా భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో సోమవారం సాయంత్రం జరిగిన ఈ వేడుకలో వేలాది మంది భక్తులు, కుటుంబ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , నగర మేయర్ గుండు సుధారాణి జ్యోతి ప్రజ్వలనం చేసి దీపోత్సవాన్ని శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక దీపోత్సవం మన సంస్కృతి, మన ఆధ్యాత్మికతకు అద్దం పడే పండుగ. ప్రజలంతా కలిసి దీపాలు వెలిగించడం, భక్తితో పూజల్లో పాల్గొనడం సమాజంలో సానుకూలతను, ఐక్యతను పెంచుతుంది అని పేర్కొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో ప్రజా భాగస్వామ్యాన్ని మరింత పెంచుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో కూడా విస్తరించేలా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ఈటీవీ తెలంగాణ ప్రతినిధులు, సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి వరంగల్ మహా నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20



గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వలన రాష్ట్రవ్యాప్తంగా ఇబ్బందులు పడుతున్న నగర అపార్ట్మెంట్ ప్రజలకు ఉపశమనం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం. వరంగల్ మహా నగరంలో పేద మధ్య తరగతి కుటుంబాలకు కలల సౌదమైన ఇంటిని ఎక్కువ శాతం అపార్ట్మెంట్ ల ద్వారా నిర్మించుకుంటూ ఉండే క్రమంలో గత ప్రభుత్వం తెచ్చిన కొన్ని అనాలోచిత నిర్ణయం వలన 25 రేట్లు పెనాల్టీలు పడటం వలన లక్షల్లో జరిమానా రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో ఇటీవలే ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం 25 రేట్లు పెనాల్టీలు పడ్డ అంశంపై చర్చించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో లక్షల్లో పెనాల్టీలు ఉన్న అపార్ట్మెంట్ వాసులకు పెనాల్టీ నుంచి రుణ విముక్తి కలగడం పట్ల తెలంగాణ వరంగల్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర మరియు వరంగల్ జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 తెలంగాణ పత్రిక







విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంత పూర్ లో గల ఎస్ వి హై స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అనంతరం స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు స్కూల్ యాజమాన్యం వెంకటేశ్వర్లు, విజయ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంఈఓ ఎండి.సలీం షరీఫ్ కోదాడ.

కోదాడ : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)





పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నవంబర్ 20 న గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రంథాలయ అభివృద్ధికి అభివృద్ధి చేసిన వట్టికోట ఆల్వార్ స్వామి ఫోటోకి పూలమాలలంకరణ చేసి నివాళులర్పించారు. విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేయబడిన గ్రంథాలయ పుస్తక పఠనంతో విషయ ప్రజ్ఞాన్యాన్ని మెరిగిపరుచుకోవాలని తెలిపారు. గ్రంథాలయానికి తెలుగు, ఆంగ్లం , హిందీ దినపత్రికలతో పాటు వివిధ రకాల సామాజిక ఆర్థిక సాంకేతిక విషయ పరిజ్ఞానం, పోటీ పరీక్షల కోసం పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు కాల నిర్ణయ పట్టిక ప్రకారం గ్రంథాలయం సద్వినియోగం చేసుకోవడం ద్వారా పాఠ్యపుస్తకాల విషయపరిజ్ఞానం అవగాహన మెరుగుపడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తన సొంత వివిధ రకాల విషయపరిజ్ఞాన సంబంధించిన 60 పుస్తకాలు ను గ్రంథాలయానికి అందించిన ఉపాధ్యాయులు బడుగుల సైదులు ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ పాఠశాల గ్రంథాలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఎం. వీర బ్రహ్మాచారి, ఎం. జానకి రాములు , ఎం. చిన్నప్ప ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ ఉద్యోగుల ఆరోగ్య భీమాపథకంపై అవగాహన సదస్సు





(తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

హెూంగార్డు ఉద్యోగుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ ఉన్నతాధికారులు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.యాక్సిస్ బ్యాంక్, బజాజ్ అలియాంజ్ సాధారణ భీమా భాగస్వామ్యంలో తక్కువ ధరలో 33 లక్షల ఆరోగ్య బీమా పథకం ద్వారా హెూంగార్డ్ ఉద్యోగులు పొందే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని కళ్యాణ మండపంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్ ఎసిపి సుశీల్ సింగ్, నరసయ్య ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ ప్రమాణ స్వీకారోత్సవం జయప్రదం చేయండి

-నూతన జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్

-పార్టీలకతీతంగా రానున్న అతిరథ మహారథులు

-కుల, మతాలకు అతీతంగా నిజామాబాద్ జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తా





నిజామాబాద్ అర్బన్, నవంబర్ 20, తెలంగాణ పత్రిక

జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షునిగా ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తున్నానని జిల్లా నూతన అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజయ్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీమంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, నిజామాబాద్ జిల్లాకు చెందిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు. అన్ని పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున రానున్నారని వెల్లడించారు. తన తండ్రి దివంగత మహా నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ ఆశీస్సులతో ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘ అధ్యక్షునిగానే కాకుండా బీసీ నాయకుడిగా అన్ని కుల సంఘాలతో సత్సంబంధాలు నెరవేర్చుకుంటానన్నారు. ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో జరిగే ప్రమాణ స్వీకార మహెూత్సవానికి భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘ జిల్లా నాయకుడు ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 20:



ఉస్మానియా యూనివర్సిటీ నూతనంగా ఉస్మానియా యూనివర్సిటీ తార్నాక ప్రెస్ క్లబ్ ఏర్పాటైంది.ప్రింట్ మీడియా ప్రతినిధులు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సమావేశమైనూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.క్లబ్ గౌరవాధ్యక్షుడిగా కంచుకట్ల నందీశ్వర్(వార్త), అధ్యక్షుడిగా రేగుంట వెంకటేశ్ (తెలుగు ప్రభ),ప్రధాన కార్యదర్శిగా అజయ్ కుమార్ సేగూరి (నమస్తే తెలంగాణ),ఉపాధ్యక్షులుగా వంగ సతీష్ రెడ్డి(దిశ),కె.సుధాకర్(సాక్షి), కార్య నిర్వాహక కార్యదర్శిగా తులసీరామ్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా ఎం.శ్రీనివాస్ (వాయిస్ టుడే),సలహాదారుగా ముదుసు కృష్ణమూర్తి (ఈనాడు),సభ్యులుగా రాజశేఖర్ (మన తెలంగాణ),తలారి శ్రీనివాస్ (నవ తెలంగాణ),ఎన్.వెంకటరమణ,క్రాంతి (ఆంధ్రప్రభ),శ్రవణ్ (ఆదాబ్ హైదరాబాద్), నరేష్ రెడ్డి (ఈనాడు)లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడతామన్నారు.విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ సమాజ పురోగతిలో భాగస్వాములవుతామని స్పష్టం చేశారు..

## బస్తీ దవాఖాన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించిన బోధన సబ్ కలెక్టర్ వికాస్ మహా

తెలంగాణ తెలుగు దినపత్రిక బోధన్. మండలం. నవంబర్ 20..



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ ను మరియు మున్సిపల్ డి ఈ యోగేష్ తో కలిసి బోధనలో 32వ వార్డును పరిశీలించిన సబ్ కలెక్టర్ వికస్ మహా అక్కడ పనిచేస్తున్న అధికారులను పనులు వేగవంతం చేయాలని త్వరత్వరగా పూర్తి చేయాలని చెప్పి అక్కడ ఉండి రాకస్పేట్ ట్రీట్మెంట్ వాటర్ ప్లాంట్ ను పరిశీలించడం జరిగింది ఫిల్టర్ మీడియా అక్కడ జరుగుతున్న పనులను సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది ప్రజల ఆరోగ్యం మెరుగైన సేవలు నీటి సదుపాయం మరియు డబ్ల్యూటీసి వారిని ఇంజనీర్లను త్వరగా పనులు పూర్తి చేయాలని వదిన సబ్ కలెక్టర్ వికాస్ మా చెప్పడం జరిగింది

# ఖమ్మం నగరంలో దారుణ హత్య
# భార్యను గొంతు కోసి హతమార్చిన భర్త

(తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరం – కొత్త మున్సిపాలిటీ సమీపంలోని లయన్స్ క్లబ్ పక్కన ఉన్న సుందులో మంగళవారం రాత్రి జరిగిన సంఘటన స్థానికులను కలచివేసింది. భార్యను కత్తితో గొంతు కోసి హత్య చేసిన భర్త భాస్కర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, గడచిన కొంతకాలంగా భాస్కర్–సాయివాణి దంపతుల మధ్య తీవ్ర విభేదాలు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఇంట్లో తరచూ గొడవలు, కలహాలు జరిగే సందర్భంలో ఈ ఘోర ఘటన చోటుచేసుకుంది. హత్యకు ముందు భాస్కర్, మొదట వారి కన్నకూతురిపై కూడా దాడికి యత్నించినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారి పైకి కత్తి దూసిన తండ్రిని ఆమె చాకచక్యంగా తప్పించుకోవడంతో ప్రమాదం తప్పింది. ఈ దాడిలో చిన్నారి చేతిలోని మూడు వేళ్ల తెగిపోయినట్లు సమాచారం. బాలికను వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత భాస్కర్, భార్య సాయివాణిని లక్ష్యంగా చేసుకుని అత్యంత కిరాతకంగా గొంతు కోసి అక్కడికక్కడే హతమార్చాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హంతకుడు భాస్కర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.మృతురాలు సాయివాణి (31) ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందినవారని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ దారుణ హత్యతో స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ద

# నిజాంపేట్ మున్సిపల్‌లో కార్మికులపై పెత్తనం అరికట్టాలి

– సూపర్వైజర్ల బదిలీ కోరుతున్న ఏఐటీయూసీ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 20:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులపై కొంతమంది సూపర్వైజర్లు పెత్తనం చెలాయించి వేధింపులకు గురిచేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యపై ఏఐటీయూసీ నాయకత్వం కమిషనర్ షబ్బీర్ అలీ, శానిటేషన్ ఇంచార్జ్ జయ్‌రాజ్‌కు అధికారిక ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో నిజాంపేట్ ప్రాంతం మూడు గ్రామాలుగా ఉన్నప్పుడు గ్రామపంచాయతీ పరిధిలో కార్మికులకు పూర్తి గౌరవం, సముచిత వేతనాలు, తగిన రక్షణ ఉండేదని గుర్తుచేశారు. ఆ సమయంలో బాచుపల్లి, ప్రగతి నగర్, నిజాంపేట్ ప్రాంతాల్లో చల్ల. సుధీర్ రెడ్డి, ఆశి. యాదయ్య వంటి కార్మిక నాయకుల ఆధ్వర్యంలో సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేశారని అన్నారు. ఉమ్మడి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత కొందరు స్వార్థపరులు, రాజకీయ ప్రయోజనాల కోసమే కార్మికులపై సూపర్వైజర్లు, వార్డు అధికారి స్థాయి సిబ్బంది ఒత్తిడి, వేధింపులు పెంచారని ఆరోపించారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం చేస్తోందని, ఇబ్బంది పెడుతున్న సూపర్వైజర్లు, సంబంధిత అధికారులను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య ప్రత్యేక పూజలు పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 తెలంగాణ పత్రిక

అమావాస్య సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల బాల ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 తెలంగాణ పత్రిక






లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, మీర్పేట్ వారి ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్, సీయోన్ కాన్సర్ క్లినిక్, ఎమ్ ఎస్ రెడ్డి లయన్ కంటి ఆసుపత్రి సహకారంతో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలోని మోడరన్ హై స్కూల్లో ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి విచ్చేసి ప్రారంభించారు.ఇట్టి మెగా హెల్త్ క్యాంప్ లో ఉచిత మందులతో సాధారణ ఆరోగ్య పరీక్షలు దంత పరీక్షలు కార్డియాలజీ, ఈ ఎన్ టీ ల్యాబ్ పరీక్షలు కంటి పరీక్షలు అన్ని పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోడెర్న్ స్కూల్ యమాన్యం సచిదేవి ముత్యంరెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్పేట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి సభ్యులు రామచందర్ రమేష్ సత్యరెడ్డి అంజిరెడ్డి స్థానికులు కోతి యాదగిరి గౌడ్, పద్మరెడ్డి, అంజయ్య, రవీందర్ రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు విసిరిన సవాలను స్వీకరించి గన్ మెన్ల లేకుండా
# ఒంటరిగా హనుమకొండ బస్టాండ్ వెళ్లిన ఎమ్మెల్యే నాయిని







– హనుమకొండ బస్టాండ్ ఆవరణలో చిరు వ్యాపారులను పలకరిస్తూ వారి యోగక్షములు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20

ఈరోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ హనుమకొండ అభివృద్ధిలో వెనుక ఉందని ప్రజలందరికీ న్యాయం చేరిన ఎమ్మెల్యే పై ప్రజలందరూ అసంతృప్తిగా ఉన్నారని గన్మెన్లు లేకుండా దమ్ముంటే బస్టాండు వెళ్లగలవా అని సవాల్ విసిరిన నేతలకు చెంపపెట్టు సమాధానం ఇచ్చిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. తాను ఎప్పుడు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల పక్షగా నిలబడ్డానే కానీ హంగు ఆర్భాటాలకు ముందు వరుసలోలేనని వెల్లడించారు. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు కూడా యూనివర్సిటీ విషయాలపై సవాల్ విసిరినప్పుడు కనీసం ముందుకు రాని నాయకులు ఇప్పుడు గన్మెన్లు లేకుండా తిరగాలని నాపై సవాల్ వేయడమంటే హాస్యస్పదమని అన్నారు. దిగజారుడు పనులు చేస్తూ రాజకీయాలను భ్రష్టు ప్రశ్నించిన రాజయ్య కూడా నా యొక్క పనితనాన్ని విమర్శిస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా కనబడుతున్నాయి. గత ప్రభుత్వం కట్టించినప్పటికీ లబ్ధిదారుల దగ్గర డబ్బులు తీసుకుని కాలయాపన చేసి లంచగొండులుగా మరింది మీరు. ప్రజా క్షేత్రంలో మీరు పరిపాలించిన కాలం మొత్తం ప్రజలకు ఏమి చేయలేదని ప్రజలు పక్కన పెడితే ఇంకా బుద్ధి లేనట్టుగా మాటలతో పబ్బం గడుపుతూ కేవలం మాటల వరకే మీ యొక్క మీనమేషాలు చూపించడం ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో విద్యావంతులుగా ఉండి ఎందరో పిల్లలకు ఆదర్శవంతంగా ఉండి ఇప్పుడు దొరగారి దొడ్డిలో బానిసవ్వడం ఆ దొరగారి మెప్పుకోసం ఊకదంపుడు ఉపన్యాసాలు అర్థం లేని మాటలు మాట్లాడడం సరికాదన్నారు. మంచి వ్యక్తి తప్పుడు పార్టీలో ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని ఏద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సవాలు స్వీకరించి స్థానికంగా ఉన్న చిరు వ్యాపారులను ఆత్మీయంగా పలకరిస్తూ అభివృద్ధి విషయాలపై వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు.

# భీమేశ్వర ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ, నవంబర్,20, తెలంగాణ పత్రిక.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ,వేములవాడ ఏఎస్పీ శేషాద్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేశారు.తరువాత ఆలయ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు, 5 డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని విప్ అధికారులకు సూచించారు. భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఏఈఓలు బ్రహ్మంగారి శ్రీనివాస్, విజయకుమారి, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన వారి, బాధిత కుటుంబాలను పరామర్శించిన
# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి

కరీంనగర్ టౌన్,నవంబర్20(తెలంగాణ పత్రిక)





గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామంలో దురదృష్టవత్తు మరణించినటువంటి దోపాట రాజేశ్వరరావు, బామండ్ల రాజవ్వ వారి కుటుంబాలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి పరామర్శించి, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలియజేస్తూ, బాధిత ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బామండ్ల ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుంబ తిరుపతి, పకిడే వీరేశం, పోలవేణి మల్లేశం,జంగిటి ప్రకాష్,కర్ర కొమురయ్య, భామండ్ల అనిల్,పోలవేని శ్యామ్, భామండ్ల రమేష్, పకిడే శ్రీనివాస్, బోయిని రమేష్, తుమ్మ మల్లేశం, దోపాట నాగయ్య, భామండ్ల బాబు, తాళ్లపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్,నవంబర్20(తెలంగాణ పత్రిక)

వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది అర్హత గల వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో 18 మందికి మొత్తం కలిపి 6 లక్షల 70 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటి వరకు 846 మందిని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఆదుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే మా కోరిక అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.లబ్ది దారులు జుట్టు లక్ష్మీనారాయణ,దారం స్రవంతి,దర్యపల్లి వాణి,పురుమల్ల శ్రీలత,ముజీబున్నీసా బేగం, యాసమీన్ ఫాదౌస్, గుర్రం సురేష్, యెన్నం మహిపాల్, సైద్ సుమర్, మహంకాళి ప్రసాద్, అహ్మద్ అలీ, భూలక్ష్మి,రాజేంద్ర ప్రసాద్, మాచర్ల శేఖర్, సుతారి మల్లేశం, సయ్యద్ మస్తాన్, గుంటి మల్లయ్య, కిష్టయ్య లకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికలు ఆపకుంటే అగ్గిపుట్టిస్తాం

-బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిందే
-బిజెపి నేతలు కిషన్ రెడ్డి, రాంచందర్ రావులపై ఆ పార్టీలోని బీసీలు తిరగబడాలి
-బీసీలను నమ్మించి నిండా ముంచారు
-బిజెపి, కాంగ్రెస్ లపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఫైర్

జయ శంకర్,భూపాలపల్లి, జిల్లా ప్రతినిధి( తెలంగాణ పత్రిక, నవంబర్, 20)

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, అప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిసి బీసీ రిజర్వేషన్లపై ఒత్తిడి పెంచాలని, డిసెంబర్ మొదటి వారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాలను వేదికగా చేసుకుని కేంద్రంపై పోరాటం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికలను ఆకకుంటే రాష్ట్రంలో అగ్గిపుట్టిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన జరిపి ఎవరి వాటా వారికి దక్కాలన్న మాటలు తెలంగాణలో ఆచరించడం లేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించే బాధ్యత ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా విస్మరించారని, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేయడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్టీల పరంగా బీసీలకు 42 శాతం ఇస్తామని ప్రకటించడాన్ని బీసీ సమాజం వ్యతిరేకిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లను పెంచే వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఎవరి వాటా



వారికి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ కాంగ్రెస్, బిజెపి పార్టీలు లోపాయికారంగా బీసీ రిజర్వేషన్లను అటకెక్కించి బీసీలను పచ్చి మోసం చేశాయని దుయ్యబట్టారు. పార్టీ పరంగా రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు.

# శ్రీ కాలభైరవ దేవాలయం లో రజిత పరమేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 తెలంగాణ పత్రిక

ఉప్పల్ హెచ్ ఎం డి ఏ లేఔట్ బాగాయత్ లోని లో కాలభైరవ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మోత్సవాల పత్రికను ఆవిష్కరించిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు కాలభైరవ స్వామి ఆలయ పూజారి కన్నయ పంతులు ఆధ్వర్యంలో కాలభైరవ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ఈగ సంతోష్ స్వప్న ముదిరాజ్ షామీర్పేట వినోద్ రెడ్డి బొమ్మల



సుధాకర్ రమాకాంత్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ రాజు అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ, కన్నమైన నరేష్ బజారు నవీన్ గౌడ్,బొడిగే మల్లేష్



కురుమ, అన్వార్ పాషా,మోహన్ నాయక్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఆపరేషన్ చెబుత్ర షాక్

తెలంగాణ తెలుగు దినపత్రిక. బోధన్ మండలం, నవంబర్.20.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని. జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో చెబుత్ర ఆపరేషన్. నిర్వహించారు. ప్రాకాసిపేట్ గోశాల ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టగా రాత్రిపూట గుంపులుగా. ఉంటూ శబ్దం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న.42. మంది యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వీరికి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం 13 వాహనాలను డిటైన్ చేశారు. బోధన్ టౌన్ సి ఐ. వెంకటనారాయణ మాట్లాడుతూ. ప్రజా సంరక్షిత భంగం.కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు తిరిగి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని యువత చెడుదారు లోకి వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని పోలీసులు సూచించారు

## గ్రామ గ్రామాన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన

-మండల అధ్యక్షుడు శ్రీనివాస్

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.20



ముదిరాజులే మత్స్యకారులు మత్స్యకారులే ముదిరాజులు అనే నినాదంతో 21 నవంబర్ 2014 న ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించింది రేపు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11 వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా గ్రామ గ్రామాల్లో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని ఈరోజు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి చొప్పరి శ్రీనివాస్ ముదిరాజు గారు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెండ్యాల ఐలయ్యగారు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అధ్యక్షులు పొన్నం మల్లయ్య, అక్కన్నపేట సొసైటీ, మండల అధ్యక్షులు గంగాధర్ రాజయ్య, కాశబోయిన యాదగిరి పొట్లపల్లి అధ్యక్షులు బోడ శంకర్, హుస్నాబాద్ కార్యదర్శి రాగుల శీను,కూరగాయల రవి,రాగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# ఉప్పల్ బాగయత్తులో మద్యం దుకాణానికి ఏర్పాటు చేయొద్దు

-ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఉప్పల్ బగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 తెలంగాణ పత్రిక







ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ లో కొత్తగా ప్రారంభింప దలచిన మద్యం దుకాణానికి వ్యతిరేకంగా సంబంధిత ఎక్సేంజ్ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ లో కొత్తగా మద్యం దుకాణం ప్రారంభిస్తున్నారని తెలిసి తద్వారా స్థానికంగా నివసించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని స్థానికులు భగాయత్ వాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న సందర్భంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి సభ్యులు గురువారం ఉప్పల్ శాసనసభ్యులుబండారి లక్ష్మా రెడ్డి ని సంబంధిత మేడ్చల్ & మల్కాజ్గిరి ఎక్స్చేంజ్ సూపర్డెంట్ కే.నవీన్ కుమార్ ను ఉప్పల్ ఎక్సేంజ్ సీఐ బి.ఓంకార్ ను ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజును కలిసి మద్యం దుకాణం పెట్టదలచిన స్థలం దగ్గర ఒకవైపు స్వయంభు కాలభైరవుని దేవాలయం ఉంటుంది నిత్యం భక్తులు దర్శనార్థం వస్తూ ఉంటారు మరోవైపు 8 ఎకరాల పార్క్ ఉంటుంది ఉదయం, సాయంత్రం పెద్దలు, మహిళలు, వాకింగ్ చేస్తూ ఉంటారు. అదేవిధంగా చిన్న పిల్లలు పార్కులో ఆడుకుంటూ ఉంటారు ఇంకోవైపు స్వామీజీలు వచ్చి వెళ్తూ ఉండే సృజనాలయ (ఐ ఫోకస్) వ్యవస్థ కార్యాలయం ఉంటుంది అదేవిధంగా లేఔట్ లో మద్యం దుకాణం ప్రారంభిస్తే ఆకతాయిలు తాగి లేఔట్ లో రోడ్లపై మద్యం సీసాలతో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడతారని, ముందే లేఔట్ లో రోడ్లపై వీధి దీపాలు సరిగ్గా లేక రాత్రిపూట మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మద్యం దుకాణం లాంటివి ప్రారంభిస్తే అసాంఘిక కార్యక్రమాలకు లేఅవుట్ అడ్డగా మారుతుందని వివరిస్తూ ఇంతకుమునుపే ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఔట్ లో మద్యం దుకాణం ఓయో రూమ్స్ హాస్టల్స్ లాంటివి పెట్టకూడదని తీర్మానించడం జరిగిందని తెలియజేస్త వీటన్నిటిని గమనించి ఎట్టి పరిస్థితుల్లో మద్యం దుకాణం ప్రారంభించకూడదని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ ఫోకస్ ముఖ్య గురువులు వాసుదేవ శర్మ దేవరుప్పల శ్రీహరి బంగ్లా శ్రీనివాస్ రెడ్డి వక్కంటి శ్రీనివాస్ రావు చంద్రశేఖర్ రెడ్డి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి

అబ్దుల్లాపూర్మెట్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక ):

-జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలుపొందిన నవీన్ యాదవ్ ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు అంజయ్య,గణేష్ నాయక్,రఘుపతి రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,నవరాజ్ పాల్గొన్నారు.



# చెక్ బౌన్స్ కేసులో 6నెలల జైలు శిక్ష

-ఫిర్యాదుదారు తరుపున కేసు వాదించిన న్యాయవాది ఉయ్యాల నర్సయ్య

కోదాడ : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)

చెక్ బౌన్స్ కేసులో నిందితురాలు కొప్పుల కామేశ్వరమ్మ కు 6నెలల జైలు శిక్ష,చెక్ అమౌంట్ 4లక్షల 50వేల రూపాయలు జరిమానా విధిస్తూ గురువారం కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె భవ్య తీర్పు వెలువరించారు.కేసు వివరాలలోకి వెళ్తే 2017జనవరి లో కోదాడ లో బిల్డర్ గా పని చేస్తున్న గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి దగ్గర కోదాడ కు చెందిన కొప్పుల కామేశ్వరమ్మ 4లక్షల 50వేల రూపాయలు అప్పుగా తీసుకొని అందుకు సెక్యూరిటీ గా 4.50 లక్షల చెక్ ఇచ్చింది. ఆ చెక్ బ్యాంక్ లో వేయగా సరిపడ నిధులు లేని కారణంగా చెక్ బౌన్స్ అవడంతో అట్టి చెక్ ను నెగోషనబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం (ఎన్ ఐ) యాక్ట్ ప్రకారం న్యాయవాది ఉయ్యాల నర్సయ్య పిర్యాదుదారు తరుపున కోర్టులో కేసు దాఖలు చేశారు. కోర్టు కేసు స్వీకరించి పిర్యాదుదారు, నిందితురాలు తరుపున సాక్ష్యాలను విచారణ జరిపి,ఇరువైపులా న్యాయవాదుల వాదనలు విన్న తర్వాత నిందితురాలు కొప్పుల కామేశ్వరమ్మ కు 4లక్షల 50 వేలు జరిమానా 6 నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తూ ఈ కేసులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య తీర్పు ఇవ్వడం జరిగింది.

# విద్యావేత్త చుక్కా రామయ్య వందవ ఏట అడుగు పెట్టారు

(తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఈమధ్య కాలంలో ప్రముఖులుగా గుర్తించబడిన వాళ్లలో వందేళ్లు పూర్తి చేసుకున్నవాళ్లు ఎవరు లేరనే చెప్పాలి.పలుమార్లు అనారోగ్యానికి గురైనప్పటికీ ఆరోగ్యం విషయంలో ఎంతో క్రమశిక్షణగా వ్యవహరించే రామయ్యగారు నేడు శతకంలోకి అడుగుపెట్టారు.రామయ్య కి పుట్టిన రోజు శుభాకాంక్షలు.

# నాసిరకం పనులకు గణత వహించిన మణికొండ మునిసిపాలిటీ

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 20 తెలంగాణ పత్రిక.



భారత దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన పూర్వ హైదరాబాద్ జిల్లా రాజధాని గోల్కొండ నుండి మణికొండ మణిహారముగా విరాజిల్లుతున్న అలకాపూర్ టౌన్ షిప్ కు వెళ్ళే రహదారి మార్గ మధ్యలో గల కిజేరా కాలనీ మురుగు నీటి కాలువ నిమిత్తమై ఈ మధ్య మణికొండ మునిసిపాలిటీ స్థానిక మాజీ కోఆప్షన్ మెంబర్ ఆద్వర్యంలో రోడ్డు త్రవ్వకాలు చేయడం జరిగినదని స్థానిక ప్రజలు తెలిపారు.రోడ్డు త్రవ్వకాలు, మట్టికుప్పలు ఎక్కడవి అక్కడనే వదిలి వెళ్లడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. రహదారి గుండా వెళ్ళే వాహన దారులు, స్థానిక ప్రజలు నానా యాతనలు పడుతున్నారని అటుగుండా వెళ్ళే సమయాన ప్రత్యక్షముగా గమనించడం జరిగినదని బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, పార్టీ ప్రధాన సలహాదారుడు బొమ్మ ఉపేందర్నాథ్ రెడ్డి తెలిపారు. ప్రజా ధనం దుర్వినియోగం చేయడంలో ఎనలేని పేరు ప్రతిష్టలు గల మణికొండ మునిసిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ఇకనుండైన చిత్త శుద్ధితో ప్రజా సౌకర్యార్థం ప్రజా ధనం వెచ్చించాలని సదరు అధికారులకు హితవు పలికారు.

# చలికి అండగా 'కేపీఆర్ యువసేన' - వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

వృద్ధులకు వెచ్చని ఆసరా.. కేపీఆర్ యువసేన ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 20 :



యువత మేల్కొంటేనే గ్రామాల ప్రగతి: కత్తెరపాక రాజేష్ వణుకుతున్న ప్రాణాలకు 'వెచ్చని' ఆసరా.. చలి పులిని తరిమేసిన 'కేపీఆర్ యువసేన' ఎముకలు కొరికే చలిలో వృద్ధులు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిన 'కేపీఆర్ యువసేన' వారి పాలిట ఆపద్బాంధవిగా మారింది. జన్నారం మండలం కవ్వాల్ గ్రామం (రాయికుంట)లో చలికి ముడుచుకుపోతున్న అవ్వాతాతలకు కేపీఆర్ యువసేన వ్యవస్థాపకులు కత్తెరపాక రాజేష్ స్వయంగా దుప్పట్లు కప్పి, వారికి వెచ్చని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. “చలి ఎవరికైనా ఒకేలా ఉంటుంది, కానీ వయసుడిగిన వారికి అది ప్రాణాల మీదకు వస్తుంది. అందుకే ఈ చిన్న సహాయం,” అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, వృద్ధులు ఈ సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన హితవు పలికారు. కేవలం దుప్పట్ల పంపిణీతో ఆగిపోకుండా.. మారుమూల పల్లెల్లో నిద్రాణమై ఉన్న యువశక్తిని మేల్కొలిపి, గ్రామాల ముఖచిత్రం మార్చడమే తమ లక్ష్యమని రాజేష్ స్పష్టం చేశారు. ఈ సేవా యజ్ఞంలో టీం సభ్యులు రాజు, బానేష్, ప్రశాంత్ తదితరులు భాగస్వాములయ్యారు.

# అర్హులైన నిరుపేదలకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల గదుల ఇళ్లు

**– ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా 408 మంది లబ్ధిదారులకు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



జయ శంకర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:(నవంబర్, 20)

అర్హులైన నిరుపేదలకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల గదుల ఇళ్లను ఇవ్వడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి డ్రా నిర్వహించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కేటాయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇళ్లు అందించాలనే దృఢ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందనలని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడంజరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతి తో సుమారు రూ.170 కోట్ల రూపాయల నిధులతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయిలో నిర్మించి అందచేస్తామన్నారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. 408 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 390 మందికి కేటాయించామని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించామని, ముగ్గురు మరణించారని తెలిపారు. ఇళ్ల నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సరఫరా, ఇతరత్రా పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.ఏ

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ సీఐటీయూ ధర్నా



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 20 తెలంగాణ పత్రిక

గుమ్మడిదల మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు విమర్శించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి, అనంతరం కమిషనర్‌కు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్మికులకు అందుతున్న 16,600 వేతనం జీవనోపాధికి సరిపోవడం లేదన్నారు. మున్సిపల్ ఏర్పాటు అయి 11 నెలలు పూర్తవుతున్నా ఇప్పటి వరకు యూనిఫాంలను పంపిణీ చేయలేదని ఆక్షేపించారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కేవలం పత్రాలపైనే ఉన్నాయికి, ఏ ఒక్క కార్మికునికి కూడా ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఒక కార్మికునికి కాలు విరిగినప్పటికీ, ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కాలం నుంచే విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదనంగా సబ్బులు, నూనె, బెల్లం, రైన్ కోట్స్ వంటి సంక్షేమ సదుపాయాలు ప్రతి సంవత్సరం సమయానికి అందజేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడంతో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లోనే ఉన్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రవీందర్, గుమ్మడిదల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, కోశాధికారి వీరేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, ప్రధాన కార్యదర్శి మహేష్, సలహాదారులు రమేష్, లింగమ్మ, కిషన్ అమ్మ, కవిత, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఉల్లాసంగా కేక్ మిక్సింగ్ వేడుక

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 20 తెలంగాణ పత్రిక






హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం ఉత్సాహభరితమైన, ఆనందకరమైన కేక్ మిక్సింగ్ వేడుకతో పండుగ సీజన్ ను స్వాగతించింది. క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ నేతృత్వంలో ఆతిథ్య విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం, క్రిస్మస్ యొక్క వెచ్చదనం, స్ఫూర్తిని జరుపుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులందరినీ ఒకచోట చేర్చింది. ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడే సంప్రదాయమైన కేక్ మిక్సింగ్ వేడుక ఆశ, ఆనందం, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. గీతంలో, ఈ వేడుక ఒక పాక శాస్త్ర ఆచారానికి మించి జరిగింది. ఎండిన పండ్లు, గింజలు (నట్స్), సుగంధ ద్రవ్యాలు, వివిధ రసాల ఉల్లాసమైన మిశ్రమంలో పాల్గొనడానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది చేతులు కలిపారు. కృతజ్ఞత, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ కేక్ లను తయారు చేయడానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు ఊరబెడతారు. 'సమాజం, భావోద్వేగం, భాగస్వామ్యం యొక్క ఆనందాన్ని ఈ వేడుక సూచిస్తుంది' అని అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. 'కేక్ అనేది ప్రేమతో తయారు చేసిన తినదగిన పదార్థం. ఐక్యత, స్నేహం, పండుగ ఉత్సాహాన్ని ఈ వేడుక ప్రతింబిస్తుంద'ని ఆమె అన్నారు. ఈ కేక్ మిక్సింగ్ వేడుక ద్వారా ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించినట్టయింది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, డైరెక్టర్–స్కూల్ ఆఫ్ టెక్నాలజీ %డ% డీన్–కోర్ ఇంజనీరింగ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఆతిథ్య బృందంతో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తంమీద ఇది వేడుకల స్ఫూర్తిని పెంచడమే గాక, ఈ సీజన్ లోనే చిరస్మణీయమైన కార్యక్రమంగా నిలిచిపోయింది.

# మొంథా తుఫాన్ దాటికి రోడ్లన్నీ గుంతల మయం

**–తాత్కాలిక మరమ్మత్తుతో ప్రజలకు కష్టాలు**
**–శాశ్వతంగా రోడ్డు నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేకు భీమగాని యాదగిరి గౌడ్ విజ్ఞప్తి**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: (నవంబర్, 20)



మొంథా తుఫాన్ దాటికి గోపాలపురం చెరువు కట్ట తెగిపోయి..అమరావతి నగర్, వివేక్ నగర్, సమ్మయ్య నగర్, టీవీ నగర్ కాలనీలు నీట మునిగాయి. దీంతో ఆ వరద నీరంతా రోడ్లపైకి రావడంతో..100 ఫీట్ రోడ్ జవహర్ నగర్ క్రాస్ నుండి గోపాలపురం క్రాస్ వరకు రోడ్డు మొత్తం కొట్టుకుపోయి గుంతలమయమైంది. మొంథా తుఫాన్ సమయంలో నీట మునిగిన అమరావతి నగర్, వివేక్ నగర్, సమ్మయ్య నగర్, టీవీ నగర్ కాలనీలను సందర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు అండగా నిలిచారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొంథా తుఫాన్ విపత్తు వలన వరద నీటి తాకిడికి కొట్టుకుపోయి గుంతలమయమైన 100 ఫీట్ రోడ్డుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెంటనే స్పందించి..కంకర డస్ట్ పోసి తాత్కాలికంగా మరమ్మత్తు చేయించారని, కానీ ఆ 100 ఫీట్ రోడ్డు మరమ్మత్తులో కంకర డస్ట్ ఎక్కువగా ఉన్నందున ఆ రోడ్డుపై నుండి వెళ్లే వాహనాల వలన దుమ్ము విపరీతంగా లేస్తూ ఇండ్లలోకి రావడంతో..ఆయా కాలనీలకు చెందిన వారు ఇండ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని, ఆ దుమ్ము వలన ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు అనారోగ్యాల పాలవుతున్నారని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజల సౌకర్యార్థం రోడ్డుకు శాశ్వతంగా మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని యాదగిరి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# వైన్ షాప్ తొలగించాలని వినాయక్ నగర్ వాసులు రాస్తారోకో

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 20.






కోటగిరి మండల కేంద్రలోని ఎత్తోండ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న వైన్ షాప్ ను తొలగించాలని వినాయక్ నగర్ కాలనీ వాసులు అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టారు. చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు కాలనీ వాసులు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ సిబ్బంది వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.... వైన్ షాప్ కాలనీలో ఉండడంతో రహదారి వెంట వెళ్లే ప్రయాణికులకు కాలనీవాసులకు ప్రభుత్వ పాఠశాలకు జూనియర్ కళాశాలకు వెళ్లి విద్యార్థిని విద్యార్థులకు కాలనీలోని మహిళలకు ఇబ్బందికరంగా ఉందని అన్నారు. పలుమార్లు కలెక్టర్ దృష్టికి బోధన్ సబ్ కలెక్టర్ దృష్టి తీసుకెళ్లిన చర్యలు తీసుకోలేదన్నారు.వెంటనే షాపును తొలగించాలని వారు డిమాండ్ చేశారు.రహదారి పక్కన ఉండడంతో మద్యం సేవించిన వారు ఇంటి పక్కన వచ్చి మూత్ర విసర్జన చేస్తూ ప్రయాణికులకు అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రహదారి వెంట వెళ్లే యువతి యువకులకు మహిళలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. తహసిల్దార్ వైన్ షాప్ పై చర్యలు తీసుకొని షాపును తొలగించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరాజ్ అల్మాస్ ముజీబ్ హమీద్ రహీద్ లింగురాం రాజు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయనున్నాం

**– కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 20 తెలంగాణ పత్రిక



రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీలో బస్తీ దర్శన్ కార్యక్రమం నిర్వహించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో మరింత వేగం తీసుకురాబోతున్నామని తెలిపారు.కాలనీలో చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో కాకుండా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పడేస్తుండటం స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తోందని ఏఎంవోహెచ్ విజయమోహన్, ఎస్ఎస్ కేశవులతో కలిసి సమస్యను పరిశీలించారు. ముఖ్యంగా హెచ్ఎండిఏ నిధుల నుంచి 3.20 కోట్లతో నిర్మిస్తున్న నూతన పార్క్ పక్కనే ఓపెన్ గార్బేజ్ పాయింట్ ఏర్పడటం చాలా అనుచితమని పేర్కొని, వెంటనే ఆ గార్బేజ్ పాయింట్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరువాత హెచ్ఎండీఏ ఇంజనీరింగ్ డిఈ రంజిత్, ఎలక్ట్రికల్ డిఈ సౌమ్య, ఫారెస్ట్ ఆఫీసర్ ప్రణీత, కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్‌తో కలిసి థీమ్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ డిజైన్, గేట్ ఎంట్రన్స్ ఆర్చ్, గజేబో డిజైన్ వంటి అంశాలపై చర్చించి తుది నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చే నెలలోపల పార్క్ నిర్మాణ పనులు పూర్తిచేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, త్వరలోనే మంత్రులు, మేయర్, ఎంఎల్ఏల చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో నరేంద్ర బాబు, ప్రభాకర్ రెడ్డి, రాములు, వెంకటరావు, గోల శ్రీనివాస్, ధనసిరి ప్రకాష్, ఎన్.ఎస్. రెడ్డి, మునీందర్, అంజద్, వీర్శెట్టి, గోవర్ధన్ రెడ్డి, బ్రహ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ విద్యార్థి డిస్టిక్ ఫస్ట్ ర్యాంక్

**–9,వ తరగతి విద్యార్థి జి. చందన**

కోదాడ : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)



శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వహించిన వ్యాసరచన పోటీలో కోదాడ నయ నగర్ అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి జి. చందన డిస్టిక్ ఫస్ట్ ర్యాంక్ రావడంతో శ్రీ సత్య సాయి సేవా సమితి డాక్టర్ నిర్మల గౌరీనాథ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. స్కూల్ విద్యార్థి వ్యాసరచన పోటీలలో డిస్టిక్ లెవెల్ లో సత్తాచాటిన శుభ సందర్భంగా జి చందనకు స్కూల్ కరస్పాండెంట్ బి ఎల్ నరసింహారావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ బి ఎల్ నరసింహారావు మాట్లాడుతూ. పాఠశాల ఇన్చార్జి ఎస్ కే వీరబాబు మరియు ఎస్కే ఫాతిమా, ఆర్. శిరీష, వెంకటేశ్వర్లు, మన్మధరావు, వెంకట్, ఆనంద్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలకు చదువుతోపాటు ఆటలు పాటలు పాటలు సాంస్కృతి కార్యక్రమాలు మరియు అన్ని పోటీ పరీక్షలకు అణువుగా పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. అలాగే విద్యార్థి ప్రతిభను కనబరిచి అవార్డును అందుకున్న సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ హాస్పిటల్లలో వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు





-జెరియాట్రిక్ సేవలు విస్తరించాలని సూచించిన మంత్రి దామోదర్
-డీఎంహెచ్‌వోలు, హాస్పిటల్ల సూపరింటెండెంట్లతో సమీక్ష
-అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వృద్ధుల వివరాలతో జాబితాలు సిద్ధం చేసుకోవాలని డీఎంహెచ్‌వోలకు సూచన

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( నవంబర్ 20)

దేశంలో.. రాష్ట్రంలో పెరుగుతున్న వృద్ధుల జనాభాకు అనుగుణంగా వారికి అవసరమైన వైద్య సేవలను కూడా విస్తరిస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. అన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్‌లో జెరియాట్రిక్ సేవలు అందించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఈ మేరకు జనరల్ హాస్పిటల్ల సూపరింటెండెంట్లు, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లతో మంత్రి బుధవారం సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన ఈ సమీక్షలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ.. జీవన ప్రమాణాలు పెరిగాయని, దీంతో వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతున్నదన్నారు. పిల్లల కోసం మనం ప్రత్యేకంగా చైల్డ్ హెల్త్ కేర్ సెంటర్లు నిర్వహిస్తున్నట్టుగానే, జపాన్, ఇటలీ తరహాలో వృద్ధుల కోసం ప్రత్యేక హాస్పిటల్లు నిర్వహించాల్సిన అవసరం భవిష్యత్తులో మన దేశంలోనూ ఏర్పడుతుందన్నారు. వృద్ధాప్యంలో వచ్చే మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని అన్ని హాస్పిటళ్లలోనూ జెరియాట్రిక్ సేవలను విస్తరించాలని మంత్రి సూచించారు. ప్రతి జీజీహెచ్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో ఇప్పటికే జెరియాట్రిక్ వార్డులు ఏర్పాటు చేశామన్న విషయాన్ని ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధుల జాబితాలు సిద్ధం చేసుకుని, వారికి ప్రభుత్వ హాస్పిటళ్లలో ఉచిత వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత డీఎంహెచ్‌వోలదేనని మంత్రి ఆదేశించారు.

**డీఎంహెచ్‌వోలు, సూపరింటెండెంట్ల అటెండెన్స్‌ను మేము మానిటర్ చేస్తున్నాం**

‘గత ప్రభుత్వం తరహాలో హాస్పిటల్, మెడికల్ కాలేజీ పేరిట అరకొర బిల్డింగులు కట్టి వదిలేయడం లేదు. ప్రతి హాస్పిటల్‌లోనూ అవసరమైనమేర డాక్టర్లను, నర్సులను, ఇతర సిబ్బందిని నియమిస్తున్నాం. ఈ రెండేళ్లలో 9 వేలకుపైగా పోస్టులను భర్తీ చేశాం.. మరో 7 వేలకుపైగా పోస్టులు భర్తీ అవుతున్నాయి. మ్యాన్ పవర్‌తో పాటు మీరు అడిగిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇక మీ దగ్గరకు వచ్చే పేషెంట్లకు సర్వీస్ చేయడం మీ చేతుల్లోని ఉంది. ప్రభుత్వ హాస్పిటళ్లు మీవి మీరు వాటిని ఓన్ చేసుకుని కాపాడుకోవాలి.. అక్కడికి వచ్చే పేషెంట్లకు మంచి సర్వీస్ అందించి రక్షించుకోవాలి. డీఎంహెచ్‌వోలు, హాస్పిటల్ సూపరింటెండెంట్ల అటెండెన్స్‌ను మేము మానిటర్ చేస్తున్నాం. మీ సిబ్బంది అటెండెన్స్‌ను మీరు మానిటర్ చేస్తున్నారో లేదో కూడా చేస్తున్నాం. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. ఎంతటివారిపైన అయినా కఠిన చర్యలు తీసుకుంటాం. అదే సమయంలో మంచిగా పని చేసే వారికి అండగా నిలుస్తాం. హాస్పిటళ్లలో పాతుకుపోయి, పని చేయించే ఆఫీసర్లపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, వార్తలు రాయించడం వంటి చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిద్దాం. వారి వివరాలను మీ హెచ్‌ఓడీలకు అందించండి. మీరు చేసిన పర్యటనలు, తనిఖీలు, ఫైండింగ్స్, యాక్షన్ టేకెన్ రిపోర్టులను ప్రతి నెలా అందించాలి.“మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన వైద్య వ్యవస్థ కూడా మారాలి.. మార్పే ప్రయత్నం చేద్దాం. ఒకప్పుడు కమ్యునికెబుల్ డిసీజెస్ ఎక్కువగా ఉండేవి.. ఇప్పుడు నాన్ కమ్యునికెబుల్ డిసీజెస్.. లైఫ్‌స్టైల్ డిసీజెస్ ఎక్కువయ్యాయి. మన హాస్పిటళ్లను కూడా బీపీ, షుగర్, కేన్సర్, గుండె, కిడ్నీ జబ్బులు లైఫ్‌స్టైల్ డిసీజ్‌లకు మెరుగైన ట్రీట్‌మెంట్ అందించే విధంగా తయారు చేసుకుంటున్నాం. అన్ని జిల్లాల్లో ఎన్‌సీడీ క్లినిక్‌లు ప్రారంభించుకున్నాం. డే కేర్ కేన్సర్ సెంటర్లు పెట్టుకున్నాం. ఐవీఎఫ్ సెంటర్లు ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు జెరియాట్రిక్ సేవలు విస్తరించుకుంటున్నాం. భవుష్యత్తులో ఈ సేవలన్నింటినీ మరింత విస్తరించుకుంటూ ప్రజలకు ప్రభుత్వ హాస్పిటళ్లలోనే మెరుగైన వైద్య సేవలు అందిద్దాం.”

**పేషెంట్లను దోచుకునే హాస్పిటళ్లపై కఠిన చర్యలు తీసుకోండి**

ట్రీట్‌మెంట్ పేరిట ప్రజలను దోచుకునే ప్రైవేట్ హాస్పిటళ్లపై కఠినంగా వ్యవహరించండి. ఐవీఎఫ్ సెంటర్లు, పెయిన్ క్లినిక్‌లు, రిహాబిలిటేషన్ సెంటర్ల పేరిట దోపిడీకి, అవకతవకలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించండి. మెడికల్ ఎడ్యుకేషన్, వైద్య విధాన పరిషత్, పబ్లిక్ హెల్త్, ఎన్‌హెచ్‌ఎం డిపార్ట్‌మెంట్ల నడుమ కోఆర్డినేషన్ ఉండాలి. ఎక్కడికి అక్కడ సమన్వయ కమిటీలను నియమించుకుని పని చేయండి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి. పోలీసులను చూడగానే నేరస్తులు భయపడినట్టు, మిమ్మల్ని చూస్తే నిబంధనలు ఉల్లంఘించే హాస్పిటళ్ల యాజమాన్యాలు భయపడాలి. కొన్ని జిల్లాల్లో సిజేరియన్ డెలువరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని తగ్గించి నార్మల్ డెలివరీలను ప్రోత్సహించండి. సిజేరియన్ డెలివరీలు మాత్రమే చేస్తున్న ప్రైవేట్ హాస్పిటళ్లపై దృష్టి సారించండి. ప్రభుత్వ హాస్పిటల్స్ నుంచి పేషెంట్లను బయటకు రిఫర్ చేయొద్దని మంత్రి అన్నారు. సబ్ సెంటర్ నుంచి జీజీహెచ్ల వరకూ అన్ని హాస్పిటళ్ల నడుమ సమన్వయం ఉండాలని ఆయన సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చిన పేషెంట్‌ను అవసరమైనప్పుడు మరో ప్రభుత్వ హాస్పిటల్‌కు మాత్రమే రిఫర్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనే అవసరమైన అన్నిరకాల వైద్య సేవలు అందించాలన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహనా సదస్సు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 20(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెక్కన్ టోల్వేస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు సూచించారు మరియు వేగ నియంత్రణ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు మరియు విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు రహదారి భద్రతా ప్రతిజ్ఞ రహదారి నాగరికతకు చిహ్నం ప్రయాణం ప్రగతికి సంకేతం సాంకేతిక యుగ వారసులమైన మనకు ప్రయాణం ఒక తప్పనిసరి అవసరం రోడ్డనేది రకరకాల వాహనాలు వేగంగా సాగిపోయే ఓ ప్రదేశం. అలాంటి రోడ్లపై మనం అడ్డదిడ్డంగా నడిపినా లేదా అజాగ్రత్తగా వాహనాలను నడిపినా ఆది అనేక అనర్థాలకు దారితీస్తుంది. అలాంటి ప్రవర్తన ఇతరులకేగాక మనకూ హాని చేస్తుంది రోడ్లపై జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఏమిటో మనం తప్పక తెలుసుకొని తీరాలి లేకపోతే అది మన ప్రాణాలకే ముప్పుగా మారవచ్చు ముఖ్యంగా రోడ్లనేవి







వాహనాల కోసమే గానీ మనుషులు నడిచేందుకు కాదు అన్న విషయాన్ని మనం బాగా గుర్తుంచుకోవాలి. వివిధ వాహనాలు వేగంగా ముందుకు సాగుతుంటాయి అలాంటి స్థితిలో మనం హఠాత్తుగా రోడ్లపైకి వెళితే ఆయా వాహనాలు నడిపేవారికి వాటిని అదుపుచేయడం చాలా కష్టమవుతుంది. అందుకని రోడ్లు దాటేటప్పుడు గానీ రోడ్ల వెంట నడిచేటప్పుడు గానీ మనం చాలా జాగ్రత్తగా ఉండాలి. రోడ్డుకి అటు పక్కనా ఇటు పక్కనా ఫుట్పాత్ లేదా కాలిబాట అనేది ఉంటుంది కదా మనం నడిచేటప్పుడు దాని పైననే నడవాలి. ఆ ఫుట్పాత్లను పాదచారుల కోసమే అంటే నడుస్తూ వెళ్లే వారి కోసమే నిర్మిస్తారు. రోడ్లపై మీరు సురక్షితంగా ఉండాలంటే ఈ కింది సూత్రాలను తప్పక పాటించాల్సి ఉంటుంది రోడ్డుకి ఎప్పుడూ ఎడమవైపునే ఉండండి ఎల్లప్పుడూ ఫుట్పాత్ పైనే నడవండి ఒకవేళ ఫుట్పాత్ లేకపోతే రోడ్డుకు ఓ పక్క నుంచి నడవండి రోడ్డుపై నడిచేటప్పుడు చదవడం గానీ ఆడడం గానీ చేయకండి రోడ్డుని దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉన్న చోటనే దాటండి రోడ్డుని దాటేటప్పుడు పరిగెత్తకండి రోడ్డుని దాటేటప్పుడు దాటడానికి ముందుగా మీ కుడివైపు ఆ తరువాత సగం దాటాక మీ ఎడమవైపున ఉన్న రోడ్డుని జాగ్రత్తగా గమనించండి ఒకవేళ ఏ రోడ్డునైనా దాటడానికి భయంగా అనిపిస్తే ఎవరినైనా పెద్దవారిని సాయం అడగండి లైటు రంగుల్ని గమనించండి ఎర్ర లైటు వేసి ఉంటే ఆగండి ఆకుపచ్చ లైటు ఉంటే ముందుకు వెళ్లండి అని సూచించారు ఈ కార్యక్రమంలో రూట్ పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## గుబ్బడి సంఘమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 20(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంఘం మండలం కుప్పానగర్ గ్రామంలోని గుబ్బడి సంఘమేశ్వర స్వామి వారిని ఈ రోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం స్వామి వారిని దర్శించుకున్న వారిలో మాజీ జడ్పీటీసీ పండరీనాథ్ మాజీ సర్పంచ్ శంకర్ బండమీది రాములు బండమీది శ్రీనివాస్ వై తరుణ్ బసంత్ పాటిల్ మాణిక్ పాటిల్ చెంగల్ జైపాల్ యాదగిరి శివ కుమార్ సిద్దేశ్వర్ స్వామి పవన్ రాథోడ్ మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు



## సమాజం లో మార్పు రావాలంటే ముందు మన లో మార్పు రావాలి

- ప్లాస్టిక్ ను నిషేందించి పర్యావరణాన్ని కాపాడుకుందాం
- జిల్లా విద్యాధికారిణి చైతన్య జైనీ




(తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుములయపాలెం : మండల కేంద్రం లోని సుబ్లెడ్, కాకరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్త గా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రామ్ లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రావు అధ్యక్షత జరిగిన మెడిసినల్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ ఫిట్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ ల ప్రారంబొత్సవానికి ముఖ్య అతిధిగా జిల్లా విద్యాధికారిణి చైతన్య జైనీ, సిజీ ఆర్ చైర్మన్ లక్ష్మారెడ్డి, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రామ్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ సమాజం లో మార్పు రావాలంటే ముందు మన లో మార్పు రావాలని,ప్లాస్టిక్ ను నిషేందించి పర్యావరణాన్ని కాపాడుకుందామని, భూమి, నీరు, గాలి కలుషితం కాకుండా చూసుకోవాలని మన పాఠశాల లో పుడమి నాయకులను ఎన్నుకోవడం అభినందనీయం అని అన్నారు.అనంతరం మదర్ ట్రీ కి పూజ చేసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యాధికారిణి చైతన్య జైనీ మీరు ప్లాస్టిక్ పూర్తి గా నిషేదించాలని ప్లాస్టిక్ బాటిల్స్ కు బదులు గా స్టీల్ బాటిల్స్ వాడాలని సూచించారు. నా తరుపున 120 బాటిల్స్ విద్యార్థిని, విద్యార్థుల కు బహుమానం గా ఇస్తున్నానని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రావు 120 క్లాత్ బాగ్స్ ను పాఠశాల తరపున పిల్లలకు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రావు, మెంటార్ టీచర్ పాపారావు,సీనియర్ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిజీఆర్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వెస్లీ హైస్కూల్లో ప్రైవేటు టీచర్కు ఎమ్మెల్యే తరపున శాలరీ పే చేస్తున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 తెలంగాణ పత్రిక

వెస్లీ హై స్కూల్ అన్నపూర్ణ కాలనీలోని పాఠశాలలో అధ్యాపకుల కొరత ఉండడంతో గత రెండు సంవత్సరాలుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ( పెద్దింటి అరుణ ) ప్రైవేటు టీచర్ గా నియమించి ప్రతి నెల వారికి శాలరీ పే చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఎమ్మెల్యే తరఫున నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఉపాధ్యాయురాలు కు శాలరీ అందజేయమైనది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ విట్టల్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ సొసైటీ చైర్మన్:సదాశివరెడ్డి



సదాశివనగర్, నవంబర్20(తెలంగాణ పత్రిక):

ఉత్తమ ప్రతిభ కనబర్చిన సొసైటీ సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి సహకార సంఘం అధ్యక్షులు సదాశివరెడ్డిని తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాలరాజు ఘనంగా సత్కరించారు.సదాశివరెడ్డిని శాలువాతో సన్మానించి మేమేంటోను అందించారు.సహకార సంఘం అధ్యక్షుడికి మరింత ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## " తిరుపతికి వెళ్లిన సన్నతన భజన మండలి సభ్యులు"



సదాశివనగర్, నవంబర్20(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన సనాతన భజన మండలి సభ్యులు గురువారం తిరుమల తిరుపతికి బయలుదేరడం జరిగింది.ఈనెల 22న తిరుపతిలో జరగనున్న అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో భజన కీర్తనలు ఆల పించనున్నారు.భజన మండలి సభ్యులను మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ వంకాయల రవి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొప్పుల నర్సారెడ్డి,వడ్ల మురళి,జంగం గంగాధర్,అశోక్ రెడ్డి,పెద్ద బాబయ్య,లక్ష్మీకాంతం,బాల్ రెడ్డి,దుర్గయ్య చిన్న బాబయ్య,చిన్న గంగయ్య,రమేష్,శంకర్,అరె రాజేందర్ తదితరులు తిరుపతికి వెళ్లిన వారిలో ఉన్నారు.

## దైవభక్తితోటి మనసు ప్రశాంతత అల్లాదుర్గం జడ్జి తేజశ్రీ



: తెలంగాణ పత్రిక రేగోడు నవంబర్ 20:

దైవభక్తి తోటి మనసు ప్రశాంతత ఉంటుందని అల్లాదుర్గం జడ్జి తేజశ్రీ అన్నారు. గురువారం అమావాస్య సందర్భంగా మర్పల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి కి నిర్వహించిన అభిషేకంలో పాల్గొన్నారు, అదేవిధంగా రేగోడు గ్రామంలోని శివాలయం లో జడ్జి తేజశ్రీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జి తేజశ్రీకి రేగోడు లో శివ దీక్ష తీసుకున్న శివ స్వాములు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేగోడు ఎస్ఐ పోచయ్య, అల్లాదుర్గం ఎస్ఐ శంకర్, పెద్ద శంకరంపేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన హుజూర్ నగర్ వివిఎం విద్యార్థులు

-వాలీబాల్ క్రీడలో విజయకేతనం ఎగరేసిన విజయ విద్యా మందిర్ విద్యార్థులు



సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) హుజూర్ నగర్ నవంబర్ 20

భువనగిరి జిల్లా బొమ్మలరామారం బుధవారం లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని విశేష ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన హుజూర్ నగర్ విజయ విద్యా మందిర్ (వివిఎం) పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నరేష్,సంజయ్ లను వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి ని పాఠశాల కారస్పాండెంట్ సిస్టర్ గాలి సుందరి, ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అనిత లు అభినందించారు క్రీడలలో మరింత ఉన్నత స్థితి చేరాలని కోరుకుంటున్నామన్నారు.

## గాయత్రి మానసిక దివ్యాంగుల కేంద్రం పిల్లల వనభోజన కార్యక్రమం నిర్వహణ





(తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం చెరుకూరు తోటలో గాయత్రి మానసిక దివ్యాంగుల కేంద్రం తరఫున ప్రత్యేక పిల్లల కోసం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులైన పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ చురుకుదనంతో, ఆటపాటలతో అక్కడ ఉన్న వారిని మైమరిపించారు. తమ వైకల్యాన్ని మరచి ఆనందంగా గడిపిన ఈ చిన్నారులు సాధారణ పిల్లలకేమీ తగ్గరని తమ అద్భుత ప్రతిభతో మరోసారి నిరూపించారు. వనభోజనంలో పిల్లలతో పాటుగా సిబ్బంది కూడా పాల్గొని వారిని ప్రోత్సహించారు. సంస్థ అధ్యక్షురాలు చట్ట సందని, యాజమాన్య సభ్యులు ఆర్. సైదులు, మంజుల నాగయ్య, ఉపేందర్, పావని, ఇందు, దేవా, సాయి తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమన్వయంతో పని చేసి పనులు పూర్తి చేయాలి






-అభివృద్ధి పనులకు స్థలాలు గుర్తించాలి

-నిర్దిష్ట గడువులోగా అందుబాటులోకి తీసుకురావాలి

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, నవంబర్, 20, తెలంగాణ పత్రిక.

వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు.వేములవాడ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, రహదారులు %c% భవనాలు, పంచాయితీ రాజ్, గృహనిర్మాణ, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు.లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి, సరఫరాలో ఇబ్బందులు దూరం చేసేందుకు వేములవాడ నియోజకవర్గానికి 220/11, 133/11 ఒక్కొకటి 33/11 (11) సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని విప్ వెల్లడించారు. ఆయా సబ్ స్టేషన్ల పురోగతి పై ఆరా తీశారు. రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి 50 ఎకరాల భూమి గుర్తించాలని, తాత్కాలిక భవనం కేటాయించాలని సూచించారు. ఈ భవనాలను సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారని తెలిపారు. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలిప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన పనుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు.10 కోట్ల రూపాయలు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని, సామాజిక భవనాలు, తదితర వాటికి ఈ నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు.

15 కోట్ల రూపాయలను పంచాయితీ రాజ్ శాఖ ద్వారా మంజూరు చేయించి, పనుల జాతర కార్యక్రమం చేపట్టడం జరిగింది. పనుల జాతరలో భాగంగా గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, మొదలైన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన పనుల పురోగతిపై ఆరా తీశారు. బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పనులు ప్రారంభం కాకుండా ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రహదారి నిర్మించే ప్రదేశాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను తొలగించి, రహదారులు నిర్మించాలని ఆదేశించారు.సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

రహదారులు, భవనాల శాఖ

మూలవాగు వంతెనకు 2015 లో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించకుండా ఉంచారని, ఈ మధ్య తిరిగి శంకుస్థాపన చేసుకున్నారని వివరించారు. వంతెన నిర్మాణం కోసం 6 కోట్ల 90 లక్షల రూపాయలు భూసేకరణ కోసం కేటాయించడం జరిగిందని, అవసరమైన భూసేకరణ చేసి, పనులు ప్రారంభించి, పనులు వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలంలో లోగా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న కల్వర్టులు, రహదారుల మరమ్మతు పనులపై ఆరా తీశారు. దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, వంతెనలకు భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.మోత్కురావుపేట- చందుర్తి రోడ్డుకు అటవీ శాఖ నుంచి అనుమతి వచ్చిందని, రూ.24 కోట్లతో రోడ్డు పనులు పూర్తి చేయనున్నామని వివరించారు. మూలవాగు, పెంటి వాగు పై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. లినీటి పారుదల శాఖ..ఏల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 10 చెరువుల పనులు మొదలు కాగా, 7 పూర్తి అయ్యాయని, మర్రిపెల్లి, లచ్చపేట, కలికోట సూరమ్మ ప్రాజెక్టుల పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ తెలిపారు. తక్కువ బడ్జెట్ తో ఎక్కువ ఎకరాల భూమి సాగులోకి తీసుకు వచ్చేందుకు రూ. 325 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, పనులు పూర్తి చేస్తే 45 వేల ఎకరాల భూములకు సాగులోకి వస్తాయని విప్ వెల్లడించారు. జిల్లాలో ఆయా ప్రాజెక్టులు పూర్తి చేస్తే దాదాపు లక్ష 50 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని వివరించారు.మల్కపేట ప్రాజెక్ట్ కోసం కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి మొత్తం 700 ఎకరాల భూమి అవసరమని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్ తెలిపారు. వాటి కోసం పూర్తి ప్రతిపాదనలు పంపాలని విప్ సూచించారు. వీటిని పూర్తి చేస్తే వేలది ఎకరాల భూములు సాగులోకి వస్తాయని విప్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు.. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, 1957 ఇండ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయడం జరిగిందని, 1482 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని, 12 ఇండ్ల నిర్మాణం ఇప్పటివరకు పూర్తయిందని గృహ నిర్మాణ శాఖ అధికారులు వివరించారు. మండలాల వారీగా ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఏమైనా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని, ఇసుక సమస్యలు ఉంటే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను విప్ ఆదేశించారు. లివీటీఏడీపీలివేములవాడ రాజన్న ఆలయం ద్వారా ప్రతి ఏడాది రూ. 186 కోట్ల ఆదాయం వస్తుందని, అదే స్థాయిలో భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు గత ఏడాది సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఇదేరోజు నవంబర్ 20 వ తేదీ 2024న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 150 కోట్ల ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.భీమేశ్వర ఆలయంలో రూ.3.50 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. రాజన్న ఆలయ వద్ద భక్తులకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. లిమిషన్ భగీరథ..లిమిషన్ భగీరథలో భాగంగా త్రాగునీరు సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అగ్రహారంలో ఉన్న మిషన్ భగీరథ గ్రిడ్ ప్లాంట్ నిర్వహణపై ఆరా తీశారు. వాస్తవాలు యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు. 9 మోటార్లు అందుబాటులో ఉన్నాయని, స్టాండ్ బై మోటార్లు కూడా ఉంచాలని, వేసవికాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ముం జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పూర్తి స్థాయిలో మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిండితే భూములు మునిగి పోతున్నాయా 318 అడుగుల వరకు నీటిని నింపామ్. ప్రాజెక్ట్ కు హద్దులు నిర్ణయించి, అధికారికంగా పూర్తి చేయాలని విప్ పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. మరోసారి సర్వే చేసి స్పష్టం చేయాలని సూచించారు. హద్దులకు రాళ్లు, చెట్లు పెట్టాలని ఆదేశించారు.మధ్య మానేరు నిర్వాసితులకు పట్టాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని, ఆలయాలు, కుల సంఘాల భవనాలకు పరిహారం ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు.వట్టిమల్ల, నిమ్మపల్లి వద్ద ఇసుక రీచ్ లు ఏర్పాటు చేయాలని విప్ కోరారు. రుద్రంగికి 42 కోట్లతో ఏటీసీ మంజూరు అయిందని, నియోజకవర్గానికి 20 వేల మెట్రిక్ టన్నుల గోదాములు మంజూరు అయ్యాయని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200 కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజాప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభావవంతంగా అమలు చేసి, ప్రజలకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సమిష్టి విజయం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, తరలింపులో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు మరింత అంకిత భావంతో పనిచేయాలని పిలుపు ఇచ్చారు.లిపనులను వేగంగా పూర్తి చేయాలిలినియోజకవర్గంలో ఆయా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులకు స్థలాలు వెంటనే గుర్తించాలని సూచించారు. సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్ళాలని, గడువులోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ కల కొత్త పార్టీ కార్యాలయానికి భూమి మంజూరు

(తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



దశాబ్దాలుగా కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్న పార్టీ కార్యాలయ నిర్మాణ కల ఎట్టకేలకు నెరవేరింది. ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలో ఒక ఎకరం స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనందం వెల్లివిరిసింది. నూతనంగా మంజూరు చేసిన స్థలాన్ని డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు పార్టీ శ్రేణుల తరఫున ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ను అభినందించారు.

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై కళాజాత

దేవరుప్పుల, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు పథకాలపై దేవరుప్పులలో కళాకారులు కళాజాత నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల బృందం దేవరుప్పుల గ్రామపంచాయతీ వద్ద గురువారం కళాజాత నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు,పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత శుభ్రత పై కళాజాత ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, గట్టగల సంజీవ, భానోత్ గణేష్, కారుపోతుల సోమయ్య, పన్నీరు కనకరాజు, అనపర్తి సప్పు, కెమిడి కనకరాజు, బిజ్జిరి చంద్రశేఖర్, చల్ల మమత, చామంతి, పద్మ, రంజాన్ బి. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో బాల్య వివాహాల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన ర్యాలీ

**- మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణా విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ సఖి సెంటర్,మహిళా సాధికారత ఐసిడిసి ఆధ్వర్యంలో నిర్వహణ**

**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 20**

సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, తుంగతుర్తి మండలాలలోని మామిడాల గొట్టిపర్తి, రావుల పల్లి, గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణా విభాగం నుండీ నాగులుమీరా ,చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సఖి సెంటర్ నుండి మహిళా సాధికారత కేంద్రం నుండి చైతన్య,వినోద్,ఐ సి డి ఎస్ టీచర్స్, రమాదేవి,ఐ సి



డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్స్ ఖైరున్నిసా బేగం సయుక్తంగా కలిసి నిర్వహించారు. గ్రామాలలోని ప్రతి వర్గానికి బాల్య వివాహాల హానికారక ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, పిల్లల భవిష్యత్‌పై కలిగే ప్రభావాలను వివరించి అవగాహన కల్పించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం మరియు భద్రతను కాపాడటంలో సమాజం బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమలలో పాల్గొన్న అందరితో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. సమాజంలోని ప్రతి వ్యక్తి చిన్నారుల భవిష్యత్తు రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో ర్యాలీ నిర్వహించటం జరిగింది బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థుల సహకారం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మరియు గ్రామాల్లో క్షేత్రస్థాయి స్కూల్ టీచర్స్ ఆశాలు ప్రభుత్వ ప్రతినిధులు సంబంధిత అధికారులు మరియు సిబ్బంది గ్రామంలో పర్యటించి,ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి అవగాహన పెంచడం జరిగింది.ఈ కార్యక్రమలలో గ్రామ ప్రజలతో పాటు పిల్లలు,ఆశా వర్కర్లు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కలు భయానికి బెంబేలెత్తుతున్న మండల ప్రజలు

**- బయట ప్రయాణించాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సిందే**

**- అధికారులు నియంత్రణ చేపట్టాలని ప్రజల ఆవేదన**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు వివిధ పనుల నిమిత్తం బయటకు రావాలన్నా, పోవాలన్నా కుక్కలు దాడి చేస్తాయని బెదిరి పోతున్నారు.ఒకటి రెండు కాదు పదుల సంఖ్యలో వీధులలో తిరుగుతూ ప్రజలపైకి దూకుతున్నా యి.దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు ముఖ్యంగా పిల్లలు,



వృద్ధులు భయంతో బయటికి రాలేని పరిస్థితి ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకొవచ్చు కుక్కలు పదుల సంఖ్యలో భౌ..భౌ.. అంటూ ప్రజలను పరుగులు పెట్టిస్తున్నాయి ఇప్పటికే పలు గ్రామాల్లో కుక్కల దాడిలో గాయాలైన ఘటనలు అనేకం ఉన్నాయి అలాంటి ఘటనలు ఎక్కువ జరగకముందే అధికారులు స్పందించి కుక్కలను పట్టుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు కుక్కల విషయంలో సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో రోడ్ల మీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటి నివారణ కోసం చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# దోపిడీ పీడనలు లేని సమసమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక): నవంబర్ 20**

భారత దేశంలో ఏనాటికైనా ఎర్రజెండా నాయకత్వంలోన దోపిడీ పీడనలు లేని సమాజాన్ని సమాజాన్ని సాధించడమే సిపిఐ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ,సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యము, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ లు అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ నాయకత్వంలో జరుగుతున్న బస్సు ప్రచార జాత గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి విచ్చేసినది. ఈ జాతాకు కు సిపిఐ మండల నాయకత్వం భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో స్వాగతం పలికారు.ఈ



సందర్భంగా జరిగిన సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నూరు సంవత్సరాలగా పేద ప్రజల పక్షాన అనేక పోరాటాల నిర్వహించి, త్యాగాలను చేసిందని,ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీదని అన్నారు. డిసెంబర్ 26వ తారీఖున ఖమ్మంలో జరిగే ముగింపు ఉత్సవాలకు అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమద్ది శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్రి అధ్యక్షురాలు సృజన, సిపిఐ రాష్ట్ర సమితి సమితి సభ్యులు ఉస్తేలా నారాయణరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, అమరాలకు పున్నయ్య అమరారపు పున్నయ్య,ముళ్ళ జానయ్య, పోటు బుజ్జిబాబు, చవ్వా వెంకన్న,త్రిపుర సుధాకర్ రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, ఈశ్వర చారి,గోవిందు, తిరగమల్ల కిరణ్, ప్రధాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**- డిసెంబర్ 11, 12 బ్రహ్మోత్సవాలు**

**- పత్రిక ను ఆవిష్కరించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 తెలంగాణ పత్రిక**

ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ నందు స్వయంభూ శ్రీ కాలభైరవ ఆలయం లో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలలో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరము డిసెంబర్ మాసం 11,12 తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాల కార్యక్రమల పత్రికను ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు స్వయంభుగా వెలసి భక్తుల కోరికల



ను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు అమావాస్య పూజలలో పాల్గొని స్వామివారికి పంచామృత అభిషేకం, మహా హారతి, హోమము, అన్నదానం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు కూష్మాండ దీపారాధన, కాకర,నారీకేల, కంద, దీపారాధన చేసి భైరవ అనుగ్రహం పొందారు కాలభైరవ స్వామి ఆలయ అర్చకులు రామకృష్ణ పంతులు కన్నయ్య పంతులు భక్తులకి ఆశీర్వాదంతో పాటు స్వామివారి దీవెనలను



అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ ఇన్చార్జ్ పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి కంచ మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ షామీర్పేట్ వినోద్ రెడ్డి బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో అనాధ వృద్ధురాలికి అధికారుల అండ జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి

**- వృద్ధ మహిళ ఆశ్రమానికి తరలింపు**

**సంగారెడ్డి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**

సంగారెడ్డి పట్టణం లోని 23వ వార్డులో నివాసం లేక ఒంటరిగా జీవిస్తున్న అనాధ వృద్ధ మహిళ పరిస్థితిని స్థానికులు జిల్లా అధికారులు దృష్టికి తీసుకొని రావడంతో, అధికారులు వెంటనే స్పందించి వృద్ధ మహిళలకు ఆశ్రయం కల్పించారు. చలి తీవ్రత పెరుగుతున్న పరిస్థితుల్లో ఆమె ఆరోగ్యం ప్రమాదంలో పడకముందే చర్యలు తీసుకోవడం ప్రత్యేకంగా కొనియాడదగిన అంశం.

**అధికారుల చర్యలు**

సంగారెడ్డి పట్టణంలోని 23వ వార్డులో వృద్ధ మహిళ పరిస్థితిని గమనించిన 23వ వార్డు మాజీ కౌన్సిలర్



కూన సంతోష్, TYSS రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కూన వేణు ఈ విషయాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖకు తెలియజేశారు. సమాచారం అందుకున్న జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, తక్షణ చర్యలకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్‌ను ఆదేశించారు.

**వృద్ధ మహిళ ఆశ్రమానికి తరలింపు:**

జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని ఆమె వివరాలు సేకరించిన తర్వాత, అమీన్‌పూర్‌లోని మహిమ మినిస్ట్రీస్ నిర్వహిస్తున్న వృద్ధుల అనాధ ఆశ్రమానికి వృద్ధ మహిళను తరలించారు. అక్కడ మహిళకు అవసరమైన వైద్యం, భోజనం మరియు సంరక్షణ అందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కూన సంతోష్, TYSS రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కూన వేణు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదానం





**కోదాడ : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)**

కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామం సాయి మందిరంలో దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు నలపాటి నరసింహారావు శేషారత్నం, బట్టు రమణ శారద దంపతులు అన్నదాతలుగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవాలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగాని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ, పూర్ణ, శ్యాం,నలపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**- టిఆర్పీ స్టేట్ జనరల్ సెక్రటరీ వట్టె జానయ్య యాదవ్**



**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక): నవంబర్ 20**

42శాతం రిజర్వేషన్‌కు మద్దతుగా నవంబర్ 27న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో తెలంగాణ కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో జరగబోయే కార్మికుల హక్కుల మహాగర్జన పోస్టర్ ను టిఆర్పీ స్టేట్ జనరల్ సెక్రటరీ వట్టె జానయ్య యాదవ్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాతకుల ఈశ్వర్,చేరకుపల్లి శ్రీనివాస్,చిట్యాల మధు,మెండే సైదులు, సూపర్ సైదులు, చిముట ఉపేందర్,లింగాల సైదులుతదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 22 వ తారీఖున జరిగే గీతా పరివార సంఘం రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**- అద్వకేట్ పి రాములు గౌడ్**



**ఇబ్రహీంపట్నం నవంబర్ 20 (తెలంగాణ పత్రిక ):-**

గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికై ఈనెల 22వ తారీఖున బషీరాబాద్ ప్రెస్ క్లబ్ నిర్వహించబడే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర గీత పరివార సంఘం ఉపాధ్యక్షుడు పి.రాములు గౌడ్ కోరారు.గురువారం ఇబ్రహీంపట్నంలో గౌడ సంఘం కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గీతా పరివారక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రం సదస్సుకు సంబంధించిన కరపత్రాలు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతు 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి పది ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని, గతంలో కేటాయించిన భూములను అన్యాక్రాంతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసు కోవాలని, కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు వెంటనే నిధులు కేటాయించాలని, కాటమయ్య రక్షణ కవచాలను అన్ని సొసైటీలకు ఇవ్వాలని అన్నారు.రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 13 కోట్ల ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేసి, వృత్తిదారుల సమస్యలపై జరగబోయే రాష్ట్ర సదస్సు విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, జిల్లా నాయకులు గురుజని యాదయ్య గౌడ్, సత్య నారాయణ గౌడ్, మధు గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ కళావతికి ఘన సన్మానం



దేవరుప్పుల, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ జి కళావతిని మంగళవారం మండల పి ఆర్ టి యూ శాఖ ఆధ్వర్యంలో ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇటీవల పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ కళావతి మాట్లాడుతూ మండల విద్యాశాఖను రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. నాతోపాటు మండలంలోని ఉపాధ్యాయులందరూ శక్తి వంచన లేకుండా కృషిచేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మండలానికి రాష్ట్రంలో మంచి గుర్తింపు రావడానికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గోలి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓడపల్లి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ,జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు రాజు ,నిహారిక, లలిత ,జ్యోతి, పద్మావతి, రాజు ,స్వప్న ,నర్మద, వెంకన్న, సత్యనారాయణ ,చంద్రశేఖర్ ,కీర్తి ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ వద్ద లైట్లు ఏర్పాటు చేయాలి

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్**



.మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 20:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండ గ్రామపంచాయతీ డివైఎఫ్ఐ గ్రామ నూతన కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిల్లాపురం వెళ్లేదారిలో ఉన్నటువంటి అండర్ పాస్ వద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్ చేశారు. అండర్ పాస్ వద్ద లైట్లు లేకపోయేసరికి రాత్రిపూట ప్రయాణం చేసే ప్రయాణికులు తీవ్రమైనటువంటి భయాందోళన గురవుతున్నారని అండర్పాస్ కింద మొత్తం చిమ్మ చీకటిగా ఉంటుందని వారు తెలిపారు. తక్షణమే రైల్వే అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కానీ అట్టి స్థలాన్ని పరిశీలించి రెండు పక్కల విద్యుత్ స్థంబాల లైట్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు సహాయపడాలని వారు పేర్కొన్నారు. చిల్లాపురం, బాబు సాయి పేట, భాగ్యగోపసముద్రం తండా, వాటర్ ట్యాంక్ తండా, రెడ్డీస్ ల్యాబ్ వెళ్లాలంటే ఆ దారి ఒకటేనని కావున అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ధనావత్ బాబు నాయక్,అశోక్,మౌలాలి, గణేష్, వినోద్, రవి, మంగతా, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో మరో పైరసీ సైట్




తెలంగాణ పత్రిక బ్యూరో, తెలంగాణ పత్రిక

ఐబొమ్మ, బప్పం సైట్లను రూపొందించి పోలీసులకే సవాలు విసిరిన ఇమ్మడి రవిని పోలీసులు కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసు ఇంకా కొనసాగుతున్న తరుణంలో ఆన్‌లైన్‌లో మరో పైరసీ సైట్ పుట్టుకొచ్చింది. కొత్తగా 'ఐబొమ్మ వన్' అనే సైట్ ప్రత్యక్షమైంది.అందులోనూ కొత్త సినిమాలు కనిపిస్తున్నాయి.కొత్తగా ప్రత్యక్షమైన ఐబొమ్మ వన్‌లో ఏదైనా సినిమాను క్లిక్ చేస్తే నేరుగా మూవీ రూల్జ్ కు రీడైరెక్ట్ అవుతోంది.ఐబొమ్మ ఎకో సిస్టమ్‌లో 65 మిర్రర్ వెబ్‌సైట్లు ఉన్నాయని, అందులో ఐబొమ్మ వన్‌ను ప్రచారంలోకి తెచ్చి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో మూవీ రూల్జ్, తమిళ్ ఎంవీ సైట్లపైనా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన నిందితుడు అరెస్ట్

ఇల్లంతకుంట, నవంబర్ 20 తెలంగాణ పత్రిక

సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన ఘటనలో నిందితుడిని ఇల్లంతకుంట పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ వివరాలను సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి బుధవారం వెల్లడించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పిట్ల శ్రీకాంత్ (తండ్రి: ఎల్లయ్య) మంగళవారం ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్తూ సిరిసిల్ల డిపో బస్సుకు సైడ్ ఇవ్వలేదన్న కారణంతో కారును తిరిగి తిప్పుకుని బస్సును అడ్డుగా నిలిపాడు. డ్రైవర్ కల్లూరి బాలరాజును దుర్భాషలాడి డ్రైవింగ్ క్యాబిన్‌లోకి వెళ్లి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.



ఆగ్రహంతో రాయిని విసరగా బస్సు అద్దం పగిలి రోడ్డుకట్ట కూర్చున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన సండి వజ్రవ్వ మోకాలికి గాయమైంది. ఇదే విషయాన్ని ప్రశ్నించిన ఓబులాపూర్ గ్రామానికి చెందిన ప్రయాణికురాలు బత్తుల రాజవ్వతో కూడా నిందితుడు వాగ్వాదానికి దిగాడు. సంఘటనను బస్సు కండక్టర్ మొబైల్‌లో వీడియోగా రికార్డు చేయగా, వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిందితుడు పరారీలోకి వెళ్లాడు. డ్రైవర్ బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇల్లంతకుంట పోలీసులు, జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఎస్ఐ అశోక్ నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాల మేరకు నిందితుడిని గురువారం సాయంత్రం రహీంఖాన్‌పేట గ్రామ శివారులో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మొగిలి తెలిపారు.

## పోర్జరి పత్రాలతో 10ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న మైహోమ్ జూపల్లి రామేశ్వరరావు

**- మైహోమ్ అక్రమాల పై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన న్యాయవాది కమతం నాగార్జున.**

**- వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆర్డీవోకి జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ.**

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 20

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 876లో గల 446 ఎకరాల ప్రభుత్వ భూమిలో 10 ఎకరాల ప్రభుత్వ భూమికి మైహోమ్స్ సిమెంట్ అధినేత జూపల్లి రామేశ్వరరావు ఫోర్జరీ పత్రాలు సృష్టించి అధికారులను మభ్యపరిచి భూమిని సెల్ డిడ్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఆ భూమిలో అక్రమ నిర్మాణాలు నిర్మించి గత 20 సంవత్సరాలుగా అనుభవిస్తున్నాడని జూపల్లి రామేశ్వరావుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మేళ్లచెరువు నివాసి హుజూర్ నగర్ న్యాయవాది కమతం నాగార్జున ఇటీవల ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు పై స్పందించిన ప్రభుత్వం వారం రోజుల్లో విచారణ నివేదిక సమర్పించాలని హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులుకు సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ కొలనుపాక సీతా రామరావు లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు విచారణకు ఆదేశించినట్లు ఫిర్యాదుదారుడైన న్యాయవాదికి



సమాచారం ఇచ్చినట్లు కమతం నాగార్జున గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కమతం నాగార్జున మాట్లాడుతూ మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించి, మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు సెల్ డిడ్ డాక్యుమెంట్ నెం:648/2001 ద్వారా అక్రమ క్రయవిక్రయాలు జరిపినారు. ప్రభుత్వ భూమిని జూపల్లి రామేశ్వరావు పేరిట అధికారులు అక్రమంగా మ్యుటేషన్ నిర్వహించారు. ఇట్టి 10ఎకరాల భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలకు చేపట్టి గత 20 సంవత్సరాలుగా అనుభవిస్తున్నారనీ, ఈ అక్రమాలపై విచారణ జరిపి జూపల్లి రామేశ్వరావుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలో ప్రభుత్వానికి



ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు స్పందించిన ప్రభుత్వం విచారణ నివేదిక వారం రోజుల్లోగా సమర్పించాలని హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు వ్యక్తిగతంగా విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాసినట్లు కమతం నాగార్జున తెలిపారు. ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్లు మ్యుటేషన్లు నిర్వహించిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్తలో కేసు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. మేళ్లచెరువులో డబ్బు ఆశ చూపి భూమాఫీయాకు పాల్పడుతున్న మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు పై కఠిన చర్యలు తీసుకోవాలని కమతం నాగార్జున కోరారు.

# రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క

**-మొదటిపేజీ తరువాయి:** జై కిసాన్ జై జవాన్ రైతులు రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. పట్టణ కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణలో రూ.92.80 లక్షల వ్యయంతో కాంప్లెక్స్ నిర్మాణ కార్యక్రమాలకు మంత్రి సీతక్క తోపాటు ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, ఎంపి సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, వివిధ ప్రజా ప్రతినిధులతో కలసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మార్కెటింగ్ కమిటీ కాంప్లెక్స్‌లో 11 షాపులు, మీటింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, రైతులు పండించే ప్రతీ పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ వారికి అండగా నిలుస్తుందన్నారు.వ్యవసాయం బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, అందుకే మార్కెట్ యార్డుల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. లాంఛనంగా మంత్రి సీతక్క చేతులమీదుగా చీరల పంపిణీ కార్యక్రమన్ని మహిళలకు బొట్టు పెట్టి చీర అందించారు. మొట్ట మొదటి సారిగా కామారెడ్డి జిల్లా నుండి చీరల పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల అభ్యున్నతినే లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమం లో భాగంగా ఈ పంపిణీ జరిగిందన్నారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో ప్రతి మహిళా 'ఉక్కు మహిళ'గా ఎదగాలన్నారు. మహిళల ధైర్యం, నాయకత్వం, పట్టుదల దేశాభివృద్ధికి కీలకమని, ఇందిరాగాంధీ చూపించిన ధైర్యసాహసాలు ఈ తరం మహిళలకు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు.

# రైల్వే ప్రయాణికుడికి తృటిలో తప్పిన ప్రమాదం..

**-మొదటిపేజీ తరువాయి:** తాజాగా కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఓ ప్రయాణికుడు కదిలే రైలు నుంచి దిగేందుకు ప్రయత్నించి చిక్కుల్లో పడ్డాడు. అయితే, ఓ ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది . స్టేషన్‌లో రైలు ఆగుతున్న క్రమంలో ఓ ప్రయాణికుడు తొందరపడి దిగేందుకు ప్రయత్నించాడు. రైలు పూర్తిగా ఆగక మునుపే దిగడంతో అతడు జారి ప్లాట్‌ఫాంపై పడ్డాడు. ప్రయాణికుడు రైలు కిందకు జారిపోతుండటాన్ని గమనించిన ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ పవన్ కుమార్ శర్మ వేగంగా స్పందించి అతడిని కాపాడాడు. ప్రయాణికుడి చేయి పట్టి వెనక్కు లాగడంతో పెనుప్రమాదం తృటిలో తప్పిపోయింది కాచిగూడ స్టేషన్‌లో ఇటీవలే ఇలాంటి మరో ఘటన జరిగింది. అక్టోబర్ 28న ఓ ప్రయాణికుడు తను ఎక్కవలిసిన రైలు కాక పొరపాటున మరో రైలు ఎక్కాడు. అప్పటికే రైలు బయలుదేరడంతో కంగారుపడి ప్లాట్‌ఫామ్‌పై దిగాడు. ఈ క్రమంలో కాలు జారడంతో ప్రయాణికుడు కంగారులో బోగీకి ఉన్న రాడ్డును గట్టిగా పట్టుకోవడంతో అతడిని రైలు కొంత దూరం లాక్కెళ్లింది. అప్పటికే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది ప్రమాదం జరిగే లోపే అతడిని కాపాడారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 20 తెలంగాణ పత్రిక

డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమా తరం 150వ సంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్చెరు పట్టణంలోని నొవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమం



లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల



సంస్థ డిఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న రవికుమార్ యాదవ్

- శ్రీ స్వామియే శరణం అయ్యప్ప
- హరిహరాసుతుడు అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరి పై ఉండాలి.
- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 20.




ఈరోజు తెల్లాపూర్ , వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు కిషోర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో లింగంపల్లి డివిజన్ కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.

# బూడిద వెదజల్లుతున్న మిల్లుల పై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 20

హుజూర్ నగర్ పట్టణంలోని లింగగిరి బైపాస్ రోడ్డులోని పార్ బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి తీవ్రమైన బూడిద కాలుష్యం వస్తున్నందున మున్సిపాలిటీ శానిటరీ ఎస్సై అశోక్ కి 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్, కోటేశ్వరరావు, ఇందిరాల రమేష్, నమ్మోజు నవీన్, గోవిందు రమేష్, కేతవరపు రాము,పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు తో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఇప్పటికీ నెల రోజుల నుంచి తీవ్రమైన బూడిద మిల్లుల నుంచి విపరీతంగా వస్తున్నందున,ఇండ్లలో



వండుకున్న ఆహార పదార్థాలపై,గాబులల్లో,బకెట్లలో నింపిన నీటిపై,ఉతికిన బట్టల పై, వాకిళ్లలో,కండ్లల్లో ఇండ్లలో ఉన్న వస్తూ వాహనాల పై బూడిద విపరీతంగా పడుతున్నందున, ఈ బూడిద వల్ల చాలా మంది ప్రజలు దగ్గు, జ్వరం, ఇతర చర్మవ్యాధులతో బాధ పడుతున్నారని వీలైనంత త్వరగా రెండు మూడు రోజుల్లో ఈ సమస్యను అరికట్టాలని, లేక ఇదే విధంగా కొనసాగితే తీవ్రస్థాయిలో 13,14, 15,16,17,18,19 ప్రాంత ప్రజలందరం పోరాటం చేస్తామని వెంటనే ఈ సమస్య పైన స్పందించి తగు చర్యలు తీసుకొని ప్రజలు ప్రాణాలు రక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, ఇందిరాల రమేష్, నమ్మోజు నవీన్ గోవిందు రమేష్, కేతవరపు రాము పెద్దారపు రామ కృష్ణ, దుగ్గి సైదులు జింకల గోపి, గొర్రె నర సింహ,అప్పుల గోపి, పాల్గొన్నారు.

# విష్ణు,లలితా పారాయణం సరస్వతి దేవి పూజలో పాల్గొన్న రాగం

- లలిత సహస్ర నామస్తోత్ర పారాయణం పుణ్యప్రదమని.
- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 20.

శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన లలిత పారాయణం మరియు సరస్వతి దేవి పూజలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సరస్వతి దేవి కృపకు పాత్రులయ్యారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సకల చరాచర సృష్టికి మూలం పరమాత్మ స్వరూపమేనని, అలాంటి పరమాత్మను మనసా వాచా కర్మనా త్రికరణ శుద్ధిగా



పూజించాలన్నారు. అందులో భాగంగా మహావిష్ణువు, లలితాదేవి, పరమశివుడిని ఇలా వారి వారి అభీష్టాలకనుగునంగా పారాయణం చేస్తే మంచిదన్నారు. ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి వారంలో ఒక రోజైనా ఆలయానికి వెళ్లడం తమ ఇంట్లో భగవన్నామ స్మరణ, సహస్ర నామ స్తోత్రాలు పారాయణం చేయడం పుణ్యప్రదమన్నారు.



ఈ కార్యక్రమంలో స్వరూప రాణి, గుల్మోహర్ పార్క్ సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర స్వామి, స్వప్న, వీణ, రాణి, వాణి, స్వరూప, వక్ష్యాయిని, మాధవి, సునీత, మంజు, మంజు వాణి, బాలమణి, జె లలిత, పి పద్మావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున హార్దిక సహాయం

-ఎలాంటి జీవనోపాధి లేకపోవడం వలన పిల్లల చదువు ఆగిపోయే పరిస్థితి

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): నవంబర్20

తీవ్ర అనారోగ్యంతో ప్రతి పదిలక్షల మందిలో ఒక వ్యక్తికి మాత్రమే వచ్చే అరుదైన వ్యాధి ఐ బి డి(ఇన్ఫలమ్మాటిరీ బొవెల్ డిసీస్) తో 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ గత మూడు నెలలుగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన భైరం వెంకయ్య ను గురువారం ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు పరామర్శించి 18,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఓపెన్



ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున 10,000/- పులిచింతల నరేష్ 5000/- సాయిబాబా ఎలక్ట్రికల్ షాప్ రామిశెట్టి శ్రీనివాస్ 3వేలు మొత్తం 18 వేల రూపాయలు వెంకయ్యకు అందజేశారు.సొసైటీ తరఫున సులువ శ్రీను మాట్లాడుతూ వెంకయ్య ఆరోగ్యం తీవ్రంగా క్షీణించి నిలబడలేని స్థితిలో ఉన్నాడని అనేక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా 20 సంవత్సరాలుగా పని చేస్తున్నాడని, వాళ్ళ పెద్ద కూతురు ఇంజనీరింగ్ రెండో సంవత్సరం,చిన్న కూతురు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నారని ప్రస్తుతం ఎలాంటి జీవనోపాధి లేకపోవడం వలన పిల్లల చదువు ఆగిపోయే పరిస్థితి,ఉందని ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, దాతలు ఆర్థిక సాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సభ్యులు రామిశెట్టి శ్రీనివాస్, సులువ చంద్రశేఖర్ , కోడిమెల లక్ష్మణ్,పిల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ దంపతులు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 20 ఉమ్మడి ఖమ్మం బ్యూరో:

ఖమ్మం : చంద్రమౌళీశ్వర ప్రసన్న ఆంజనేయ దేవాలయంలో 300 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదంను బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ దంపతులు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పాల్గొని శివరామకృష్ణతో మరియు బీసీ నాయకులతో కలిసి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు వడ్డించారు . ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి తనికెళ్ళ శివాలయంలో ప్రతి కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు ఏర్పాటులు నిర్వహిస్తున్నామని తెలిపారు . అలాగే వివిధ ప్రాంతంలో వివిధ సందర్భాలలో కూడా అన్నదానాలను మరో అయిదు సంవత్సరాలు మొత్తం 10సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్నామని అన్నారు . ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో మాకు ఎంత సంతృప్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు . మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయటం ఎంతో మంచి శు భపరిణామం అని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో , సుఖ



సంతోషాలతో వారి జీవితంలో వెలుగులు నింపాలని కోరారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య , ప్రధాన కార్యదర్శి అమృతపు మల్లికార్జున్ , పద్మశాలి సంఘం ఉద్యోగ విభాగం దుస్స సత్యనారాయణ , కమ్మర్తపు నాగేశ్వరరావు , పిల్లల మరి కొండలరావు , యూత్ విభాగం పులిపాటి సంపత్ , చందా వీరభద్రం , డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ దంపతులను గురు స్వామి గురుస్వామి చింత నిప్పు శ్రీనివాస్ , పెద్దమల్ల శ్రీనివాసు , లేడ బోయిన వెంకటేశ్వర్లు లు శాలువాతో సత్కరించి అభినందించారు .

# వందేమాతరం సామూహిక గీతాలాపన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 20 తెలంగాణ పత్రిక:

డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్చెరు పట్టణంలోని నొవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



(తెలంగాణ పత్రిక) నవంబర్ 20కూసుమంచి

ఖమ్మం జిల్లా: కూసుమంచి మండలం గ్రామంలో బుధవారం అయ్యప్ప సాములు మాల ధారణ చేశారు. మాల ధారణ తొలి రోజు పురస్కరించుకుని కూసుమంచి గ్రామంలో కార్తిక మాసం సందర్భంగా వెంకట్ నారాయణ (అయ్యప్ప) గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి గ్రామంలో మంద నాగులు విజయమ్మ వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు భవాని స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంద నాగులు విజయమ్మ మంద మధు స్వర్ణ మంద జానకి రామ్ కన్య సామి ప్రసన్న మంద మోహన్ రావు నళిని చిన్న నవీన్ నరాటి వెంకన్న రమేష్ వెంకటేష్ బెల్లంకొండ రనిల్ మమత సరూప ఉపేందర్ నరేష్ కిష్టాపురం గ్రామస్తులు అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న కు పరామర్శ

-మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి



డోర్నకల్ నవంబర్ 20(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారంగా మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని, మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, తగు సూచనలు తెలిపారు, వారి వెంట, అల్వాల ,ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి, బిక్షపతి గౌడ్, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## డీఎల్ పీవో కు ఘన సన్మానం

ముధోల్:20నవంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ మేజర్ గ్రామ పంచాయతీని జిల్లా డీఎల్ పీవో లక్ష్మణ్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గడ్డం సుభాష్, ముధోల్ బిసి జెఎస్సి ప్రధాన కార్యదర్శి గుంజలోల్ల నారాయణ ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీవో శివకుమార్, గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాలపై పట్టింపేది



నార్సింగి నవంబర్ 20 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డుల మారిపోయింది. పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. పచ్చని మొక్కలు, చెట్లతో మినీ పార్కును తలపించేలా పల్లె ప్రకృతి వనం నిర్మాణం కోసం ప్రభుత్వం సంకల్పించింది. ప్రకృతి సహజంగా పండ్లు, పువ్వులు లభించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసేందుకు పూనుకుంది. అయితే ఆచరణలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. క్షేత్రస్థాయిలో సరైన నిర్వహణ లేక పల్లె వనాల పరిస్థితి అధ్వానంగా మారింది.గ్రామంలో పూర్తి చెత్త పల్లె ప్రకృతి వనంలో వేయడంతో పక్కన ఉన్న ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.చెత్త సేకరణ కోసం రెండు మూడు రోజులకు ఒకసారి ట్రాక్టర్ రావడం జరుగుతుందని చెత్త తీసుకువచ్చి పల్లె ప్రకృతి వనంలో వేయడంతో ప్రక్కనే నివసిస్తున్న ప్రజలు పాములు దోమలు రావడంతో భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు.విపరీతమైన దోమలు రావడంతో రోగాల బారిన పడుతున్నామని అధికారులు స్పందించి ఇప్పటికైనా చెత్తను తొలగించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు,ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు:సిపి సజ్జనార్

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 20:



పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు,ఆర్టీసీ సిబ్బందితో సహా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన,బెదిరింపులకు దిగిన,దాడులు చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్ని సిపి సజ్జనార్ అన్నారు.విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే భారత న్యాయ సంహిత(బీఎన్ఎస్)లోని 221,132,121(1) సెక్షన్స్ ప్రకారం బాధ్యులపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తాం.హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తాం.గుర్తుంచుకోండి.ఒక్కసారి కేసు నమోదైతే భవిష్యత్ అంధకారమయ్యే ప్రమాదం ఉంటుంది.పాస్ పోర్టు జారీకి, ప్రభుత్వ ఉద్యోగానికి ఇబ్బందులు వస్తాయి. క్షణికావేశంలో ఏ చిన్నతప్పుచేసిన జీవితాంతం కుమిలిపోయేలా చేస్తాయి అన్ని సిపి సజ్జనార్ తెలియజేశారు..

## కోహెడ మండల మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్ కుమారుని వివాహ వేడుకలకు హాజరై...- నూతన వధూవరులను

కోహెడ. మండల్. తెలంగాణ పత్రిక. 20



ఆశీర్వదించిన.– బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం.కోహెడ మండల మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ పొన్నాల లక్ష్మణ్ – నవ్య దంపతుల ప్రథమ పుత్రుడు చిరంజీవి అరుణ్ కుమార్ – చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి అన్విత వివాహ విందు కార్యక్రమానికి.... భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కోహెడ మాజీ సర్పంచ్ మంద రాజయ్య, అడ్వకెట్స్ భాస్కర్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనబడుట లేదు

మెదక్ జిల్లా చేగుంట మండలం తెలంగాణ పత్రిక 20/11/2025



చేగుంట మండల్ వడియారం గ్రామానికి చెందిన నల్ల పరిమేష్ తండ్రి కిషన్, వయసు 25 సంవత్సరములు, వృత్తి కూలి పని, తేదీ 18 /11 /2025 నాడు మధ్య రాత్రి ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా ఏంటో వెళ్లిపోయినాడు అతడు కోలం ముఖం కలిగి తెలుపు రంగు కలడు, ఎత్తు సుమారు 5 ఫీట్లు కలడు ఇంట్లో నుండి బయలుదేరినప్పుడు మెరున్ రంగు షర్టు నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు, చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదు ఇట్టి విషయంలో అతని తల్లి నల్ల యాదమ్మ భర్త నల్ల కిషన్ వయసు 60 సంవత్సరములు కులం ముదిరాజు నివాసం వడియారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని చేగుంట ఎస్సై దర్యాప్తు ప్రారంభించినది

# మా పై వచ్చిన ఆరోపణాలు వాస్తవం కాదు

అసత్యపు ఆరోపణలకు పాల్పడితే సహించేది లేదు.
భూమి కబ్జాకు గురి కాలేదని ఆధారాలున్నాయి.
చిట్టేడి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 20.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో. మాజీ సర్పంచ్ వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సీఎన్ రెడ్డి పై వచ్చిన భూకబ్జా ఆరోపణలను ఖండిస్తూ వారి సొంత గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ. కావాలనే రాజకీయ కక్ష తోటి మా కుటుంబ సభ్యుల ఎదుగుదల భరించలేక కక్షకట్టుకొని మాపై నిరాదరమైన ఆరోపణలు చేస్తూ గ్రామంలోని సుక్క స్వామి కోడతల కరుణాకర్ బుర్ర నరసింహ తోటి ఇష్టానుసారంగా మాపై దుష్ప్రచారాలు మీడియా ద్వారా వాకిటి అనంతరెడ్డి మాట్లాడిపిస్తున్నారు. మేము మా కుటుంబము ఎవరి భూమిని కబ్జా చేయలేదు ఎవరైతే మీడియా ద్వారా రైతులు మాట్లాడినారో వారు స్వయంగా వారి భూమికి సంబంధించిన పాస్బుక్కులు డాక్యుమెంట్లు తీసుకొని మండల అధికారులు సంప్రదిస్తే మేము స్వచ్ఛందంగా వారి భూమి కబ్జా చేసినట్టయితే పట్టాదారులకు అప్పచెప్పుతాము. కానీ వారికి ఎలాంటి పాసుబుక్కులు లేక డాక్యుమెంట్స్ లేక ఎలాంటి ఆధారాలు లేక మాపై మీడియా ద్వారా భూమి కబ్జా చేసినామని అనడం సరైనది కాదు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రైతుల ద్వారా మాట్లాడించడం వాకిటి అనంతరెడ్డి కి సరైనది కాదనీ. జిల్లా అధికారులు ఏడి గారు సర్వే చేసిన సాక్షాదారాలు మా దగ్గర ఉన్నాయి. మీడియా ద్వారా నేను ఒకటే చెబుతున్నాను ఇకనైనా అరూరు గ్రామపంచాయతీ దగ్గర కూర్చొని గ్రామ ప్రజల ముందు మండలాధికారుల ముందు చర్చిద్దాం రండి అని మీడియా ద్వారా మాట్లాడినారు. కొంతమంది రైతులు ఆవుల బిక్షపతి, యశోద వెంకటేశం గొడుగు యశోద వెంకటేశం, కొల్లూరు నరసింహ, నిమ్మల రామచంద్రు, సొల్లు చెన్నమ్మ, బుర్ర సుశీల ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మాకు ఎలాంటి అన్యాయం జరగలేదని మా భూమి మేము కబ్జాలోనే ఉన్నామని మాకు వీలుకాక సిఎన్ రెడ్డికి కౌలుకు ఇచ్చినామని మాకు సరైన పాసుబుక్ డాక్యుమెంట్స్ మా పేరునే ఉన్నాయని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని వాళ్ళ అభిప్రాయాలు కూడా మీడియా ద్వారా చెప్పినారు.

# బీసీ రిజర్వేషన్లు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

-తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్.
-పార్టీ పరమైన రిజర్వేషన్ల వల్ల.బీసీలకు నష్టం

మిర్యాలగూడ ప్రతినిధి నవంబరు 20:(తెలంగాణ పత్రిక):-




తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42% చట్టబద్ధంగ సాధించాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ అన్నారు.తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థలలో 34 శాతం కేటాయించి బీసీలకు చట్ట సభల్లో అవకాశం కల్పించారన్నారు బడుగు బలహీన వర్గాల రాజకీయ, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ మళ్లీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఆశాభావం వ్యక్తం చేశారు బీసీలను అవసరాలకు ఓటు బ్యాంకుగా చూస్తున్న కొన్ని రాజకీయ పార్టీలు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించకుండా పార్టీ పరంగా ఇస్తామని చెప్పడం సమంజసం కాదని అన్నారు బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలన్నారు అదేవిధంగా అసెంబ్లీలో సాక్షిగా బిసి బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి పార్టీ కేంద్రం నాయకత్వంతో కొట్లాడి రిజర్వేషన్లు ఒప్పించాలన్నారు, టిఆర్ఎస్ పార్టీ రిజర్వేషన్లు సాధించకపోతే విఆర్ఎస్ తీసుకుంటుంది అన్నారు ఒకవైపు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు పెంచుతామని చెపుతుంటే రాష్ట్ర%శీ% లో మాత్రం కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాజకీయాలు చేయడం బీసీ ప్రధాని అని చెప్పుకొని రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బిజెపి ద్వంద వైఖరి అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని బీసీలు ప్రతిపక్షం లోకి రాగానే బీసీ బిల్లు కోసం పోరాడుతున్న టిఆర్ఎస్ పార్టీలో తీరును హేయమైన చర్యగా భావిస్తున్నాం, ఇదేవిదంగా వ్యవహరిస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలు తగిన గుణపాఠం చెప్పి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీని తిరిగి ఆదరించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. దానికి అనుగుణంగా స్థానిక సంస్థల్లో ఫలితాలు ఉండబోతున్న అన్నారు.

# యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి రోషిని జైస్వాల్ కి ఘన స్వాగతం

-ఘనంగా సన్మానించిన రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ సభ్యులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 20



జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఇందిరా భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రోషిని జైస్వాల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి జుబేర్ అహమ్మద్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి విన్నూత్న రెడ్డి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్ అనుభవిస్తున్న సమస్యల గురించి వారికి వివరించడం జరిగింది,గ్రామ స్థాయి,మండల్ స్థాయి,అసెంబ్లీ స్థాయి కమిటీలు వేయడం జరుగుతుంది అని కొనియాడారు,రాష్ట్ర రాజకీయాల్లో అయిన దేశ రాజకీయాల్లో అయిన యూత్ కాంగ్రెస్ వెన్నుముకగా పనిచేస్తుంది.అని అన్నారు తదుపరి రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ సభ్యులు శాలువతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్,రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి జలంధర్,ఉపాధ్యక్షులు,జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్,రాయికల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాపురపు రాజీవ్,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినెటర్ బొద్దుల శివ కుమార్,నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ సమస్యపై TGSPDL చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన

-పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 20 తెలంగాణ పత్రిక



పటాన్చెరు డివిజన్ పరిధిలోని గృహ యజమానులు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకపోవడం వల్ల విద్యుత్ కనెక్షన్లు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ రోజు టీజీఎస్పీడీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారుకిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు జిహెచ్ఎంసి పరిధిలోని వ్యక్తిగత గృహాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు జారీ చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు తమ ఇళ్లకు విద్యుత్ మీటర్లు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 239 చదరపు గజాలలో ఉన్న ఇళ్లకు జిహెచ్ఎంసి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయకపోవడం వల్ల గృహ యజమానులు, విద్యుత్ శాఖ మరియు జిహెచ్ఎంసి అధికారుల వద్ద సమస్యలు పెరుగుతున్నాయని వివరించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసేందుకు ప్రత్యామ్నాయంగా సమర్పించగల ధృవీకరణ పత్రాలు లేదా సులభతర విధానాలపై పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వవలసిందిగా టీజీఎస్పీడీఎల్ చైర్మన్‌ను కార్పొరేటర్ అభ్యర్థించారు.

# మాదిగ వనభోజనాలను విజయవంతం చేయండి

-మాదిగ జాతి అభ్యున్నతికై పాటుపడండి
-రండి కదలి రండి మాదిగ బిడ్డలారా
-పిలిపినిచ్చిన, గుండా రమేష్ మాదిగ,కూసపాటి శ్రీనివాస్ మాదిగ

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, శేషగిరి నగర గ్రామపంచాయతీలో, ఈనెల 24వ తేదీ నా జరుగు మాదిగ వనభోజనాల కార్యక్రమం కోసం కొప్పుల రమేష్ మాదిగ కాంగ్రెస్ నాయకులు ని కలసి మాదిగ జాతి తలపెట్టిన కార్యక్రమం గురించి వివరించి,ఇట్టి కార్యక్రమం కోరకు ఆహ్వానించటం జరిగింది.మాదిగ జాతి నాయకులు కొప్పుల రమేష్, మాట్లాడుతూ, తనకు జాతితో జరిగిన కొన్ని గత జ్ఞాపకాలను మాదిగ జాతి బాహుబలి కుసపాటి, శ్రీనివాస్,తో పంచుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో . మాదిగ బాహుబలి కూసపాటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుండా,రమేష్, దంసలపూడి, భాస్కర్, మచ్చ, పృధ్వీ రాజు, మంద, సాంబయ్య పాల్గొన్నారు.

# ఎగసిన పొలిటికల్ కెరటం ధర్మపురి సంజయ్

**తండ్రి డి శ్రీనివాస్ బాటలో తనయుడు**
**సంజయ్ నే జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మున్నూరు కాపులు**
**చేతికి రాజకీయ ఆయుధం రాగానే అభివృద్ధి కోసం యుద్ధం చేస్తానన్న సంజయ్**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 20, తెలంగాణ పత్రిక



తండ్రి బాటలో తనయుడు తండ్రి నడిచిన మార్గాన్ని అనుసరిస్తూ.. ఆయన వారసత్వాన్ని కొనసాగించబోతున్నారు.. ఆయనే ధర్మపురి శ్రీనివాస్ పెద్ద కుమారుడు నిజామాబాద్ తొలి మేయర్ ధర్మపురి సంజయ్.. సంజయ్ అంటే "విజేత".. "విజయవంతమైన " తెలివైన వ్యక్తి అని అర్థం.. స్పష్టంగా మాట్లాడగలవారు.. సహజ నాయకులుగా ఉంటారు.. ఎప్పటికీ గెలిచేవారు అంటారు.. ధర్మపురి సంజయ్ కూడా ఆ వ్యక్తిత్వాన్ని నిజం చేసే పనిలో నిమగ్నం అయినట్టు కనిపిస్తోంది.. ఈ క్రమంలో అసలు సందర్భం గమనిద్దాం.. డిఎస్ కుమారుడైన ధర్మపురి సంజయ్ ను ఇప్పుడు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. డిఎస్ మరణం వరకూ ఆయనే జిల్లా అధ్యక్షునిగా మున్నూరు కాపులకు పెద్ద దిక్కుగా ఉన్నారు.. జిల్లా మొత్తం డిఎస్ కు ఉన్న పట్టు అందరికీ తెలుసు.. వాస్తవానికి నిజామాబాద్ జిల్లాలో మున్నూరు కాపులు బలమైన రాజకీయ వర్గంగా కొనసాగుతుంది.. చివరి వరకూ డీఎస్ కు బలం కూడా ఆ వర్గమే నిలిచింది.. ఇప్పుడు కుమారుడు సంజయ్ కూడా అదే రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ముందుకు దూకుతున్నారు.. మున్నూరు కాపులు కూడా సంజయ్ కే తమ పట్టం కడుతున్నారు.. వారు కూడా తమ రాజకీయ ఆయుధం సంజయ్ అని భావిస్తున్నారు.. అందుకే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

**పోగొట్టుకున్న చోటే**

ధర్మపురి సంజయ్ ఎన్నికలకు ముందు రాజకీయంగా చైతన్యంగా కనిపించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాస్త సైలెంట్ అయ్యారనే చెప్పాలి.. దానికి కారణం లేకపోలేదు.. నిజామాబాద్ తొలి మేయర్ గా పని చేసిన సంజయ్.. ఆ తర్వాత నిజామాబాద్ అర్బన్ అభ్యర్థిత్వాన్ని ఆశించారు.. సంజయ్ ని పెద్ద స్థాయిలో చూడాలని తండ్రి డీఎస్ చిరకాల వాంచ.. కానీ ఆయన మరణంతో మున్నూరు కాపులు సైతం తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.. తమ పెద్ద దిక్కు దూరం అయ్యిందని శక్తి తగ్గిందని అంతా నిరాశకు లోనయ్యారు.. అప్పుడు సంజయ్ కి మేమున్నాం అని స్వయాన సీఎం రేవంత్ రెడ్డి సైతం భరోసా కల్పించారు.. అందుకే మున్నూరు కాపులు.. మళ్ళీ డీఎస్ వారసత్వానికే నాయకత్వం అప్పగించారు.. పోగొట్టుకున్న చోటే వెతుక్కోవడం మేధావులు చేసే పని.. సంజయ్ కూడా నిజామాబాద్ లోనే అందులోనూ వారికి సెంటిమెంట్ అయిన మున్నూరు కాపు సంఘం తోనే మళ్ళీ రాజకీయ పునర్నిర్మాణం ప్రారంభిస్తున్నారు..

**రాజకీయ శక్తిగా సంజయ్**

నిజామాబాద్ అర్బన్ కాదు.. ఇప్పుడు జిల్లా మొత్తం చక్రం తిప్పే స్థాయికి ఆ మాటకొస్తే రాష్ట్ర వ్యాప్తంగా బీసీల పరంగా రాజకీయం నడిపే స్థాయి సంజయ్ ప్లాన్ చేసుకుంటున్నట్లు కనిపిస్తుంది.. నిజామాబాద్ జిల్లా విషయానికి వస్తే ఐదు అసెంబ్లీ స్థానాలు ఒక పార్లమెంట్ స్థానం ఉంటుంది.. అంతటా.. ప్రతీ గ్రామంలో మున్నూరు కాపుల ప్రాతినిధ్యం గట్టిగా కనిపిస్తుంది.. డీఎస్ కూడా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లారనీ ఇతర కులాలను కూడా కలుపుకొని వెళ్లాలని సంజయ్ ప్లాన్.. వింగ్స్ డెవలప్ చేయాలని ఆలోచన చేస్తున్నారు.. ఉమ్మడి ఆలోచన చేస్తానని వారి ఆలోచనతో భవిష్యత్తు కార్యాచరణ చేస్తాం అని ప్రకటించారు.. రాహుల్ ఆశయంతో ముందుకు వెళ్తానని రాజకీయంగా ముందుకు వెళ్తానని చెప్పుకొస్తున్నారు.. నిజామాబాద్ అభివృద్ధి నా మొదటి ఎజెండా అంటున్నారు

**సంజయ్ కి కార్పొరేషన్ చైర్మన్ పదవి..?**

సంజయ్ నా చేతికి ఆయుధం వచ్చాక యుద్ధం చేస్తాననీ సంజయ్ ప్రకటించారు... పదవి ఊహాగానాలు నిజం కావాలని కోరుకుంటున్నానని వ్యాఖ్యానించారు.. దీన్ని బట్టి సంజయ్ కి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి రాబోతుందని ప్రచారం జరుగుతోంది... అదే జరిగితే ముందుగా సంతోష పడేది జిల్లాలోని మున్నూరు కాపులంతా.. ఆ తర్వాత వారి కోరిక కూడా పెద్దగానే ఉంది.. డిఎస్ కొడుకు సంజయ్ ని ఎమ్మెల్యేగా మంత్రిగా చూడాలని వారంతా బలంగా కోరుకుంటున్నారు..

# రైతుల శ్రేయస్సు కై సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలి

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాదులో 72వ సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా కొత్వాలకు సన్మానం రైతుల శ్రేయస్సుకై సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు,72వ అఖిలభారత సహకార వారోత్సవాల, ముగింపు సందర్భంగా హైదరాబాద్ గన్ ఫౌండరీ లోని,సహకార విద్య శిక్షణ సంస్థలి ఆధ్వర్యంలో గత మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికై రైతాంగానికి విశేష సేవలు అందించిన వారిని సన్మానించారు.,కొత్వాల, రెండుసార్లు,ఉత్తమ సొసైటీ అధ్యక్షునిగా పాల్వంచ సొసైటీని రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీ అవార్డులు,పొందేలా కృషి చేశారు.,డిసిసిబి డైరెక్టర్ గా డిసిఎంఎస్ చైర్మన్ గా రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా గత 21 సం// గా పాల్వంచ సొసైటీ అధ్యక్షునిలి గా రైతాంగానికి సేవలందిస్తున్న,కొత్వాల శ్రీనివాసరావు, ను కొత్తగూడెం సొసైటీ అధ్యక్షునిగా కొనసాగుతున్న,మండే వీర హనుమంతురావు, చర్ల సొసైటీ అధ్యక్షుడుగా ఉన్న,పరుచూరి రవికుమార్లి లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వారిని ఎంపిక చేసి గురువారం హైదరాబాదులో వారిని శాలువా,మెమెంటో,ప్రశంసా పత్రంతో సన్మానించారు ఖమ్మం జిల్లా నుండి,సామినేని వెంకటేశ్వరరావు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి చల్లగుండ్ల కృష్ణయ్య, లను సన్మానించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ గన్ఫౌండరీ లో జరిగిన సమావేశంలో,కొత్వాల, మాట్లాడుతూ సహకార రంగంతోనే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకార విద్యా శిక్షణ సంస్థ తెలంగాణ సహకార యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి అన్నపూర్ణ,నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి,నాప్సికాబ్ వైస్ చైర్మన్,కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు,కేసీటీసీ,పొనగంటి రాజయ్య తదితరులు సీనియర్ సొసైటీ అధ్యక్షులను శాలువా మెమంటోలతో సత్కరించారు.

# శ్రీ బగలాముఖి శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకున్న

**-టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,20 (తెలంగాణ పత్రిక):



నేడు శివ్వంపేట్ మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ బగలాముఖి శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం భగలాముఖి అమ్మవారి యొక్క చరిత్ర, విశేషాలను ఉపసకులు తెలియజేశారు. ఆ తర్వాత అమ్మవారి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద మంత్రలతో ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్,మన్నే శ్రీనివాస్,శివ గౌడ్,సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు, లక్ష్మణ్,మహేష్, ఆంజనేయులు,నందకిశోర్ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొనారు.

# సంగారెడ్డి జిల్లా స్థాయిలో మెరిసిన పటాన్చెరు ఆరిజిన్ స్కూల్ విద్యార్థినీ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 20 తెలంగాణ పత్రిక




సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన 53వ బాలవైజ్ఞానిక ప్రదర్శన మరియు 13వ ఇన్స్పైర్ అవార్డులు-మానక్ (2025-26) పోటీలలో పటాన్చెరు ఆరిజిన్ పాఠశాల విద్యార్థినీ రూపొందించిన వినూత్న ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అల్లర్ల నియంత్రణలో పోలీసులకు రక్షణ కల్పించేలా మిరియాల స్ప్రే మరియు చూపు చెదరగొట్టే అధిక కాంతి దీపం అమర్చిన ప్రత్యేక రక్షణ కవచాన్ని ఆమె రూపొందించింది. శాంతిభద్రత పరిరక్షణలో, గుంపు నియంత్రణ సమయంలో పోలీసులు ఎదుర్కొనే ప్రమాదాన్ని తగ్గించే దిశగా ఈ కవచం ఉపయుక్తమవుతుందని జడ్జీలు అభిప్రాయపడ్డారు తేలికపాటి నమూనాగా రూపొందించిన ఈ కవచంలో మిరియాల స్ప్రే వ్యవస్థ, ప్రబల కాంతి దీపం, భద్రతా నియంత్రణ పరికరం వంటి కీలక లక్షణాలు ఉండటం జడ్జీలను ఆకట్టుకుంది. ప్రాజెక్ట్‌లో ప్రతిబింబించిన సృజనాత్మకత, సామాజిక ప్రయోజనం, సమస్య పరిష్కార దృష్టికోణం ఆధారంగా జిల్లా కమిటీ ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ – మానక్ రౌండ్‌కు ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈ విజయంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న

**-మొక్కల ప్రేమికుడు,విశ్వామిత్ర చౌహాన్**



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బాలల దినోత్సవంను పురస్కరించుకొని నవంబర్ 14 నుండి నవంబర్ 20 వరకు మహిళా శిశు దివ్యాంగుల వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో భాగంగా ఈరోజు ముగింపు రోజు జిల్లా కలెక్టర్,శ్రీ,జితేష్ వి పాటిల్ ఐఏఎస్ చేతుల మీదుగా వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిరోజు మొక్కలు నాటుతూ విశేష సేవలు అందిస్తున్నందుకుగాను చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్,కు ప్రశంసా పత్రం తో పాటు మేమంటోను అందజేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, చిన్నారిని అభినందిస్తూ భవిష్యత్తులో పచ్చదనం కోసం మరింత కృషి చేయాలన్నారు ఇటీవల జాతీయ అవార్డు అందుకున్న కలెక్టర్,కి విశ్వామిత్ర చౌహాన్ మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) విద్యాచందన,జిల్లా డీఈవో నాగలక్ష్మి, జిల్లా డిడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, షీటీం ఇన్స్పెక్టర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ టౌన్ పోలీసులు వాహనాల తనిఖీ



తెలంగాణ తెలుగు దినపత్రిక. బోధన్. నవంబర్ 20.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ టౌన్ పోలీసులు ప్రతిరోజు వాహనాల తనిఖీ మరియు అలాగే త్రిబుల్ రైడింగ్ చేసిన వారికి ఫైన్ వేయడం ఒక్కొక్క వాహనానికి పాత చాలాన్ ఉంటే అవి తప్పనిసరిగా కట్టాలని మరియు ప్రతి వాహనాదారుడు హెల్మెట్ ధరించాలని మైనర్ బాలులకు తల్లిదండ్రులు వాహనం ఇవ్వకూడదు వారు ఒకవేళ వాహనాన్ని నడిపితే చట్టరీత్య చర్య తీసుకోబడును వాహనాల తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ను కూడా చెక్ చేయడం జరుగుతుంది. సిపి గారి ఆదేశాలను సారం డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఎక్కడైనా సప్లై చేస్తున్నట్టు తెలిస్తే వారిని పట్టుకుని తగిన శిక్ష విధించడం ఇట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం లో టౌన్ సి వెంకటనారాయణ. జామ్ ధర్. ముత్తయ్య గంగాధర్ మరియు వారి సిబ్బంది తో వాలో తనకు నిర్వహించడం జరుగుతుంది.

## సామూహిక 'వందేమాతారం' గీతాలాపన



సదాశివనగర్, నవంబర్20(తెలంగాణ పత్రిక):

స్వాతంత్ర పోరాటంలో ముఖ్య భూమికను పోషించిన వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర,జిల్లా శాఖ పిలుపు మేరకు బిజెపి సదాశివనగర్ మండల శాఖ తరపున అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం ఆలాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు రావడం జరిగింది.వందేమాతరం గేయం దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని,దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యం కలిగి ఉందని జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు,తిరుమల చక్రధర్ గౌడ్,జిల్లాల రమేష్ రెడ్డి,జిల్లా నాయకులు,గంగారెడ్డి,సాయిలుమండల ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి,మండల కేంద్ర అధ్యక్షులు నిమ్మల చిన్న గంగాధర్,బూతు అధ్యక్షులు ధర్మారెడ్డి,మహేష్, పూర్వ బూతు అధ్యక్షులు బస్వయ్య,సాయికుమార్,వంశి,సామాజిక మాధ్యమ అధ్యక్షులు,నరేందర్,పూర్వ నాయకులు,వంగిటి రాజు,కరుణాకర్ రెడ్డి,రాజమౌళి,ధర్మ,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## “అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు ఇందిరమ్మ చీరాల పంపిణీ!

**-కోటి మంది మహిళలకు కోటి చీరలు**



**సదాశివనగర్, నవంబర్20(తెలంగాణ పత్రిక):**

కోటి మంది మహిళలకు కోటి చీరలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ చీరలకు సంబంధించి గురువారం దూరవాణిలో ఐకేపీ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు.అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు సూచించారు.బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించనున్నారు.చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు.ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉత్పత్తికి అనుగుణంగా రెండు దశలుగా చీరల పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు.తొలి దశలో గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు.ఇందిరా గాంధీ జయంతి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ప్రసాద్, సీసీలు అంజయ్య, రాజు, భూమయ్య, ప్రతాప్, నరేందర్ రెడ్డి, అకౌంటెంట్ రమేష్, వివోఏలు పాల్గొన్నారు.

## శ్రీ రామ్ చరిత్ర మానస్ పూజలో పాల్గొన్న బోయిని మహేష్ యాదవ్

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 20**





శేరిలింగంపల్లి లోని బిహారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేందర్ బాబు నూతన గృహప్రవేశం మరియు శ్రీ రాంచరిత్ మనస్ (సుందరండ్ పత్)కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ తో పాటు బీజేపీ నాయకులు మణిక్ రావు ,విజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా నిరుపేద పిల్లలకు బట్టలు వితరణ



**ముస్తాబాద్ నవంబర్ 20(తెలంగాణ పత్రిక)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు చిన్న కొడుకు చిట్నేని సాయిరాం జన్మదిన సందర్భంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో కేక్ కట్ చేసి చిప్పలపల్లి గ్రామానికి చెందిన 13 మంది నిరుపేద మరియు తండ్రి లేని 15 సంవత్సరాల లోపు పిల్లలకు బట్టలు వితరణ చేశారు.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమ్మటి రాజమల్లు ఈ విషయం తెలపడం తోనే మంచి మనసుతో13 మంది చిన్న పిల్లలకు ఆడ,మగ పిల్లలకు బట్టలు అందించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు,చిట్నేని విద్యాసాగర్ రావు,చిట్నేని శ్రీనివాసరావు,ఎల్లా గౌడ్,శ్రీనివాస్,సుద్దాల భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**-మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20:**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆటో యూనియన్ కార్మికులు కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఆటో యూనియన్ జిల్లా మండల అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ కార్మికులు పడుతున్న కష్టాలు గుర్తించి ఏదైనా ప్రమాణ సంభవించి ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాలకు పెద్ద దిక్కు కోల్పోతారని ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ మండల అధ్యక్షుడు ఇబాదుల్లా ఖాన్ తో పాటు మండల ఆటో యూనియన్ సభ్యులు జిల్లా నాయకులు మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయం 58వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న

**-కొత్తగూడెం డిఎస్పి,ఏఆర్ రెహమాన్ అబ్దుల్లా**

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక )**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా కేంద్ర గ్రంథాలయం ముగింపు కొత్తగూడెం డిఎస్పి ఏఆర్ రెహమాన్ అబ్దుల్లా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, కార్యక్రమానికి వివిధ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన ఉత్సవం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,కార్యక్రమ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్పీ రెహమాన్ అబ్దుల్లా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. టి పి సి సి కార్యదర్శి నాగ సీతారాములు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, గ్రంథాలయ కార్యదర్శి, కే. కరుణ కుమారి పాల్గొన్నారు గత వారం రోజులు జరిగిన వివిధ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు పాల్గొని బహుమతులు పొందారు బహుమతులు పొందిన చిన్నారులను ఉద్దేశించి రెహ్మాన్ మాట్లాడుతూ మీరు శ్రద్ధగా చదివి మంచి పేరు తెచ్చుకోండి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు సమాజానికి ఆదర్శంగా నిలవండి ఈ పోటీలలో పాల్గొని మీలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మాత్రమే గ్రంథాలయాలలో పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఆశీర్వాదాలు తెలియజేశారు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని వైఫై ఫోన్లో సెల్ఫోన్లో చూడటం వలన సమయం వృధా అవుతుందని చిన్నతనం నుంచి పుస్తక పాఠనా అలవాటు చేసుకోవాలని ఇలా అలవాటు చేసుకున్న వారు తప్పనిసరిగా ఒక ఉన్నత స్థానంలో ఉంటారని అందుకు కష్టపడాలని సూచించారు ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు బహుమతిని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్ గ్రంధపాలకురాలు చేయమని మృదుల మధుబాబు వంశీకృష్ణ వాణి రుక్మిణి గీత గ్రంథాలయ సిబ్బంది కాంగ్రెస్ యువజన నాయకుడు ఈశ్వర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# హలో మాల - చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

**-జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జాతీయ మాల మహానాడు సిరిసిల్ల ఇన్చార్జి ఎడ్ల రాజ్ కుమార్ హలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు , మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానడు జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్ ఎగదండి స్వామి ఏడబోయిన రాజు పిట్ల రఘు బండ రమేష్ గడ్డి సురేష్ మండల అధ్యక్షులు గన్నె నాగరాజు, లక్కం బాబు మండల నాయకులు దోసల రామచంద్రం దోసల శంకర్ టేకుమల్ల ప్రవీణ్ దోసల కార్తీక్ బండ మహేందర్ ఎగదండి రామస్వామి ఎగదండి అర్జున్ లక్కం నాంపల్లి పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే,రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ చిత్రపటాలకు పాలాభిషేకం

**-మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో..**

**పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 20.**



పోతంగల్ మండలంలోని చెక్ పోస్ట్ వద్ద రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ..... పోతంగల్ మండలంలోని చెక్ పోస్ట్ నుండి హున్స గ్రామం వరకు 11 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టుటకు 30 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రత్యేక చొరవ తీసుకొని పోచారం శ్రీనివాస్ రెడ్డి బీటీ రోడ్డు నిర్మాణం పనులకు నిధులను మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బాన్స్ వాడ నియోజకవర్గంలోని మండలాలు పలు గ్రామాలలో బురదగా ఉన్న రోడ్లను సిసి రోడ్లుగా బీటీ రోడ్లగా నిర్మాణం చేపట్టుటకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. మండలాలను అభివృద్ధి పరచటంలో ప్రత్యేక నిధులను మంజూరు చేస్తూ గ్రామ గ్రామాన రోడ్లను చేపట్టిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ ఎంపీపీ గంధపు పవన్ కుమార్ మాజీ సర్పంచ్ లు ఏజాజ్ ఖాన్ గంట్ల విట్టల్ ఏఎంసీ మాజీ చైర్మన్ నీరడి గంగాధర్ సుంకిని మాజీ ఎంపీటీసీ హనుమంతరావు పటేల్ కోడిచర్ల మల్లేష్ మాణిక్యప్ప శివరాజ్ పటేల్ వెంకట్ రెడ్డి మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణం లోని 14 వార్డు లో గుంతల పడిన రోడ్ లను పరిశీలించడం జరిగింది

**-రోడ్ పనులకు శంకుస్థాపన చేసినారు పనులు మరిచినారు**

**-అభివృద్ధి పనులు శంకుస్థాపనలకె పరిమితమా**

**-శంకుస్థాపన చేసిన పనులు వెంటనే ప్రారంబించాలి**

**-బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**

**హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.20**





హుస్నాబాద్ పట్టణం లోని వార్డుల ల్లో సి సి రోడ్లు మురికి కాలువల నిర్మాణం కోసం ప్రతి వార్డుకు, 50 లక్షలు రూపాయల నిధులు కేటాయించి పనులకోసం శంకుస్థాపన చేసినారు కానీ నెలలు గడిచిన కొన్ని వార్డుల్లల్లో పనులు ప్రారంభానికి నోచుకోలేదు పట్టణం లో ప్రతి వార్డు లో మురికి కాలువలు సి సి రోడ్ లు నిర్మాణం చేస్తాం అని గొప్పలు చెప్పుకొని తిరగడం తప్ప ఆచరణలో చూపడం లేదు కొన్ని వార్డు లో గతం లో వేసిన సి సి రోడ్ లు భారీ వర్షాలకు దెబ్బ తిని అస్త వేస్థ0గా తయారు అయినావి రోడ్ ల నడువలన్ని వాహనల పై ప్రజల వెళ్లంటే ఇబ్బందులు పడుతున్నారు సి సి రోడ్లు బాగలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే పరిస్థితి లో లేరు గతం లో అనేక సార్లు అధికారులకు మరియు పాలకులకు గుంతల పడ్డ సి సి రోడ్ల కు మర్మతులు చేపట్టాలని కోరిన ఫలితం లేకుండా పోయిన్ది హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు రాష్ట్ర మంత్రి వర్గం లో ఉన్న అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేసిన పనులు సరిగా జరుగడం లేదు శంకుస్థాపన చేసిన పనులు ప్రారంబించడానికి నెలలు,, లేక సంవత్సరాలు గడుపుతార అని ప్రశ్నినిస్తున్నాం పట్టణం లో ఇంకా అనేక వార్డులలో శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభం కాలేదు కనీసం ఇప్పటికై గౌరవ మంత్రి వర్యులు పట్టించు కోని వెంటనే శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభించాలని కోరుతున్నాము లేకుంటే ప్రజల పక్షాన నిలబడి బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తంది అని తెలుపుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ పాలొగొన్నారు. అభినందనల తో... అయిలేని మల్లికార్జున రెడ్డి

## మహిళలను గౌరవిద్దాం సంప్రదాయాన్ని కాపాడుదాం

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి**

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,20 (తెలంగాణ పత్రిక):**



గ్రంథాలయ 58వ వారోత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవం మరియు కీర్తిశేషులు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళలని గౌరవించడం మన భారత సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని తెలిపారు. మాజీ ప్రధాని కీర్తిశేషులు శ్రీమతి ఇందిరా గాంధీ మొట్టమొదటి మహిళా ప్రధానిగా దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు అని అన్నారు. ఆమె ఆశయాలను మనమందరం ముందుకు తీసుకుని వెళ్లాలని కోరారు.

# కవాతు శిక్షణలో పాల్గొన్న ఎర్రజెండా కార్యకర్తలు

మణుగూరు నవంబర్ 20, తెలంగాణ పత్రిక:

ఖమ్మం నగరంలో దేశవ్యాప్తంగా సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు, కన్నుల పండుగ జరగనున్న దృష్ట్యా నగరంలో కనివిని ఎరుగని రీతిలో 5 లక్షల మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ, దీనికి 40 దేశాల నుండి ప్రతినిధులు, జాతీయ నాయకులు హాజరుకానున్నట్లు మణుగూరు పట్టణ సిపిఐ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో రెడ్ షర్ట్స్ వాలంటరీ ఎర్రజెండా కవాతు కోసం మండలానికి చెందిన దాదాపు 100 మంది సిపిఐ కార్యకర్తలు నాయకులకు వాలంటరీ ఎర్రజెండా కవాతు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న రెడ్ షర్టు వాలంటీర్లను భారీ ప్రదర్శనలో ముందు బాగాన నిలచి కవాతు చేయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కవాతు శిక్షణ కోసం స్థానిక సుభాష్ చంద్రబోస్ స్టేడియంలో శిక్షణ ఇవ్వడం



జరిగిందని తెలిపారు. కవాతు శిక్షనలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం డీ పహీం, మణుగూరు మండల పట్టణ కార్యదర్శిలు లు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్,జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు,ఎడారి రమేష్, అశ్వాపురం మండల కార్యదర్శి



అనంతనేని సురేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య కార్యదర్శ సమ్మక్క, ప్రమీల, చిదేం ఉష, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, కొత్తపల్లి సీతారాములు,అదెర్ల సురేందర్ , ఎస్ డి ఉమర్, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు పవన సాయి,అక్కినపల్లి నాగేంద్రబాబులు పాల్గొనగా సుమారు వంద మంది వాలంటరీ శిక్షణ లో పాల్గొన్నారని తెలిపారు.

# ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో వృద్ధురాలికి బి నెగిటివ్ రక్తం అందజేత

**-26 వ సారి రక్తదానం చేసిన వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి**

కామారెడ్డి ,నవంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి మానవతా దృక్పథంతో ఎల్లారెడ్డి లోని ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై సత్తవ్వ (65) వృద్ధురాలికి అత్యవసరంగా బి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభ్యం కాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఓ,ఏ,బి,ఏబి నెగిటివ్ గ్రూపులకు సంబంధించిన రక్తం దొరకడం చాలా కష్టంతో కూడుకున్న పని అని తక్కువ మంది రక్తదాతలు మాత్రమే అందుబాటులో



ఉంటారని అలాంటి రక్తదాతల్లో అశోక్ రెడ్డి ఒకరిని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ సకాలంలో బి నెగటివ్ రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. సంవత్సర కాలంలో మూడుసార్లు రక్తదానం చేస్తూ ఎన్నో సందర్భాల్లో గర్భిణీ స్త్రీలకు వివిధ ఆపరేషన్ల నిమిత్తమై డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచిన రక్తదాత అశోక్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) నిరంతరం కృషి చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్, టెక్నీషియన్లు జీవన్,వెంకటేష్ లు పాల్గొన్నారు.

# హుజురాబాద్ స్థానిక ఎన్నికలలో పై చేయి మాదే “ఎంపీ ఈటల”

**- జమ్మికుంటలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్.**
**- రైతు గోస పట్టించుకోని ప్రభుత్వం.**
**- నేను మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకున్న వాణ్ణి కాదు.**
**- ప్రజలను, ధర్మాన్ని, పనిని నమ్ముకున్న వాణ్ణి.**
**- 25 ఏళ్లు ఇలానే బ్రతికిన. ఉన్నదాన్నే చెప్పుకునే తెలివి లేని వాళ్ళం.**
**- సర్పంచ్ లను గెలిపించుకొనే భాద్యత నాది. ఈటల రాజేందర్..**

హుజురాబాద్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట ప్రెస్ మీట్ లో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చాయి కానీ కాంటాలు లేవు, మిల్లుల్లో రోజుల తరబడి ధాన్యం దింపుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. క్వింటాల్ కి 8 కేజీల తరుగు తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడితే ఈ దోపిడీ ఎందీ అని రైతులు అడుగుతున్నారు. మీరు సన్న వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తా అన్నారు.. ఇంకా అందరికీ అందలేదు ఈసారి అయినా ప్రతి రైతుకు అందించాలని కోరుతున్నాను.రెండు లక్షల రుణమాఫీ కూడా ఇంకా పెండింగ్ లో ఉంది.వర్షాలు పడి వరి మునిగింది, తుఫాను మట్టి పాలు చేసింది.. నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలానీ డిమాండ్ చేస్తున్న. పత్తి విషయంలో కూడా నాన్చకుండా



కొనుగోళ్లు చేయాలి. 7 క్వింటాల్ నిబంధన లేకుండా కొనుగోళ్లు చేయాలని కోరుతున్నాం. సీసీఐ కూడా వర్షం వల్ల నష్టపోయి ఉన్నారు కాబట్టి నిబంధనలు సడలించాలి. ఫసల్ భీమా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే రైతులకు ఇబ్బంది ఉండేది కాదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక వార్డు మెంబర్స్, సర్పంచులను, ఎంపీటీసీ,ఎంపీపీ, జీపీటీసీలను గెలిపించుకుంటాం.మెజారిటీ సీట్లు మావే..వీరంతా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటారు. వారికి ఉన్నంత అవగాహన మాకు కూడా ఉండదు. ఎమ్మెల్యేగా గెలవాలి అంటే వీరి పాత్ర కీలకం. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. రెండు మున్సిపాలిటీలలో కూడా బూత్ పటిష్టం చేసుకొని గెలిపించుకుంటాం. 107 గ్రామ పంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో ఇప్పుడు కూడా అంతే కష్టపడి గెలిపించుకుంటాం. త్వరలోనే నాయకులు కార్యకర్తలందరితో స్ట్రాటజీ మీటింగ్ పెట్టుకుంటాం.నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పీటీసీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ ఓడిపోయింది లేదు.80 శాతం సర్పచులు మావే.ప్రతి ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించుకున్నాం. హుజూరాబాద్ ప్రజలకు నా విజ్ఞప్తి మా వాళ్ళని గెలిపించి ఇవ్వండి. పనులు చేయించే జిమ్మేదార్ నాది అని హామీ ఇస్తున్న. నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సవత్సరం తరువాత ఏడాదిగా ఏం చేశారు అని ధర్నా చేశారు.మరి ఇప్పుడు గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేశారు..మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారు అని అడుగుతున్న.ప్రజలు చీకట్లో ఉండి పోయినం బిడ్డ అని ఏడుస్తున్నారు. అయిపోయింది ఏదో అయిపోయింది అప్పుడప్పుడు రా బిడ్డ అని అడుగుతున్నారు. నువ్వు రాకపోతే వెలుగు లేదని ప్రజలంటున్నారు. నన్ను 25 ఏళ్లు గుండెల్లో పెట్టుకున్న గడ్డ హుజూరాబాద్.ఈ ప్రజలను ఎలా మర్చిపోతా. తట్టెడు మట్టి తీయలేదు అన్నారు కదా..మీరు వంద స్పీడ్ తిరుగుతున్న 4 లైన్ల రోడ్లు ఎవరు వేశారు? కంటిరెప్పపాటు కరెంటు పోకుండా ఉండే సబ్ స్టేషన్లు ఎవరు కట్టించారు, ఎప్పుడు జలకళ ఉండేలా చెక్ డామ్ లు నిర్మించింది ఎవరు, కమలాపూర్లో ఎడ్యుకేషన హబ్ తయారు చేసింది ఎవరు.. ఇవన్నీ మా ప్రజలకు తెలుసు. దొంగముఖాలకు అర్థం కావు..అబద్ధాలు నమ్ముకొని బ్రతికే వారు..వారికి ప్రజలే బుద్ధి చెప్తారు అని అన్నారు.

# మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి ఫిర్యాదు

**-ఔరంగాబాద్ యస్.సి కాలనీలో జియో**
**-సిగ్నల్ నెట్వర్క్ సెల్ టవర్ ను నిర్మిస్తున్నటువంటి పనులను తక్షణమే నిలిపివేయాలని**
**-యువజన అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,20 (తెలంగాణ పత్రిక):

ఔరంగాబాద్ యస్.సి కాలనీ నివాస గృహముల మధ్యలో జియో సిగ్నల్ నెట్వర్క్ సెల్ టవర్ ను నిర్మిస్తున్నటువంటి పనులను తక్షణమే నిలిపివేయాలని యువజన అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గోప్యంగా జరుగుతున్న నివాస గృహాలకు ఆనుకొని సెల్ టవర్ నిర్మిస్తే విపరీతమైన రేడియేషన్ ప్రభావం ప్రాణనష్టం జరుగుతుంది అని అన్నారు. ఔరంగాబాద్ ఒకటో వాడు ఎస్సీ కాలనీలో సెల్ టవర్ కారణంగా జరిగే ప్రమాదాలు వివరిస్తూ



స్కూల్ మరియు చిన్న పిల్లలకు వృద్దులకు అనేక అనారోగ్య సమస్యలతో నివసించే మనుషుల ప్రాణాలకు హానికరమైన ప్రమాదాలు ఏర్పడే ప్రమాదం ఉంది. కావున దీని వలన రేడియేషన్, అంటూ, వ్యాదులు, వచ్చే ప్రమాదం ఉన్నందున ఇట్టి టవర్ నిర్మాణ0 సంబంధం లేని ఇతర గత అనుమతులు చూపిస్తూ మా కాలనీ కాలనీగృహాలకు అనుకొని మధ్యలో నిర్మాణాలకు లేని అనుమతులు ఉన్నయంటూ జియో టవర్ మేనేజ్మెంట్ నిర్వాహకులు దబాయిస్తూ చాటుమాటున హడావిడిగా దొంగ నిర్మాణాలను ప్రస్తుతం జరుగుతున్నటువంటి పనులను ఆపివేయగలరని కాలనీ వాసులందరమూ అభ్యర్థిస్తూ మా ఫిర్యాదు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఔరంగాబాద్ యస్.సి. కాలనీ హవేలీ ఘనపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా నాయకులు అస్తరుగళ్ల బాలరాజ్, మరియు నాయకులు బాబు, లక్ష్మణ్, దయాకర్,భాను, శీను, స్వామి, ఉదయ్, కార్తీక్, అంజద్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్ల వివాహానికి కేటీఆర్ చేయూత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీయ తన తల్లి గతంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందాగా, తండ్రి ఉపాధి నిమిత్త ము గల్ఫ్ దేశం వెల్లి అక్కడే వున్నాడు. ఇక్కడ చేసిన అప్పులు తీర్చక పోవడంతో అప్పుల బాధతో ఈ నెల 23న జరగాల్సిన కూతురు పెళ్ళికి రాలేకపోయాడు. బంధువుల సహకారంతో జరుపుతున్న పేదింటి వివాహానికి కేటీఆర్ లక్ష రూపాయలు చేయూతను అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కొమిరి శెట్టి లక్ష్మణ్, కోలుముల బాలరెడ్డి, ఎర్రమ్ అంజిరెడ్డి, సురేందర్, భాస్కర్, సతీష్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# పేదలకు చేయూత సీఎంఆర్ఎఫ్

**-ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి**



ముస్తాబాద్ నవంబర్ 20(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం,ప్రాణాలు కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వైద్య సహాయం కోసం ఎవరైనా ఎదురుచూస్తే,మా ద్వారా ప్రభుత్వం వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.చెక్కులు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ వైద్య సహాయం తమకు పెద్ద తోడ్పాటు అయ్యిందని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రమంత్రి సీతక్కను అడ్డుకున్న రైతులు



కామారెడ్డి , నవంబర్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క కు చేదు అనుభవం ఎదురైంది. కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరులో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల్లో పాల్గొన్న అనంతరం నిజామాబాద్ జిల్లా సిరికొండలోని ఎవరెస్ట్ శిఖర అధిరోహిత మాలావత్ పూర్ణ ను పరామర్శించేందుకు వెళుతుండగా రామారెడ్డి మండల కేంద్రంలో ఆమెను అడ్డుకున్నారు. సన్న రకం వరి ధాన్యానికి బోనస్ డబ్బులు ఇవ్వాలని, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. దీంతో ఆగ్రహం చెందిన మంత్రి సీతక్క అసలు మీరు రైతులేనాఅంటూ అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

నవంబర్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ధాన్యం వరిగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పీపీసీ ఇన్చార్జీలు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు తెచ్చే వరికుప్పలకు తేమశాతాన్ని ప్రతిరోజు కచ్చితంగా పరిశీలించాలని, 17 శాతం తేమ వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్ని సంచులు కేటాయించి, ఏలాంటి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సంబంధిత కొనుగోలుదారులను ఆదేశించారు. గురువారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఆయన ఆకస్మికంగా కొనుగోలుదారు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 శాతం తేమ వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్ని బస్తాలు అందజేయాలన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు



నల్లబెల్లి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)

అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ శిశు అభివృద్ధికి పునాది వంటివని తాసిల్దార్ ముప్పు కృష్ణ, నర్సంపేట సిడిపిఓ మధురిమ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ శిశు ఆరోగ్యం, పోషణ, టీకా కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, మహిళలపై హింస వంటి సమస్యలను గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో అంగన్వాడీ టీచర్లు ముందుండాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, టీకాలు, గర్భిణీల సేవల్లో అంగన్వాడీ టీచర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి విజయ్ కుమార్, ఎంపీడీవో శుభనివాస్, ఎస్సైలు గోవర్ధన్, వెంకటరెడ్డి, ఎంఈఓ అనురాధ, ఏవో రజిత, నల్లబెల్లి, మేడేపల్లి వైద్యాధికారులు ఆచార్య, జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్నేని వెంకటరత్నం బాబు 75 వ పుట్టినరోజు వేడుకలు



కోదాడ:నవంబర్20(తెలంగాణ పత్రిక)

కోదాడ మాజీ సర్పంచ్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు 75 వ పుట్టిన రోజు వేడుకలను కోదాడ పట్టణంలోని అయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు.అయన అభిమానులు వెంకటరత్నం బాబును శాలువాల తో సన్మానించి వారి సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నా పుట్టిన రోజుకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు నలజాల శ్రీనివాసరావు,నంబూరి సూర్యం, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు, కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్,ఖాజా,కర్రి శివ సుబ్బారావు, నేమ్మాది దేవమణి ప్రకాష్, కారింగుల అంజన్న గౌడ్, పిల్లుట్ల శ్రీనివాస్,గంధం పాండు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, మల్లెల బ్రహ్మయ్య, మందలపు శేషు, అల్తాఫ్ హుస్సేన్, బాయ్ జాన్, రావేళ్ళ కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్, లైటింగ్ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్ తదితరులు మరియు కార్యకర్తలు నాయకులు పెద్దలు మరియు యువకులు మరియు మహిళ అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో లక్షదీపాల అలంకరణ

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం దంపతులు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 20.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న సంఘము గ్రామంలో పుణ్యక్షేత్రం మైన శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో లక్షదీపాల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని శివలింగానికి ప్రత్యేక పూజలు పాలాభిషేకం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం దంపతులు, కుటుంబ సభ్యులు.

## దోమకొండ ఆసుపత్రి మీ 50 పడకల ఆసుపత్రిగా పనులు ప్రారంభించాల నీ వినతి

- మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి, నవంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా వెంటనే పనులను ప్రారంభించాలని కోరుతూ దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ గురువారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు, ఎంపీ సురేష్ హెడ్కర్ కు వినతి పత్రం అందజేసినట్లు మాజీ జెడ్పిటిసి తీగలు తిరుమల గౌడ్ తెలియజేశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 28 తారీకు న 50 పడకల ఆసుపత్రిగా మార్చుటకు తెలంగాణ ప్రభుత్వం ఫైనాన్స్ అనుమతి చేసినట్లు తెలిపారు. ఇప్పుడున్న



ఆసుపత్రిలో 50 పడగల ఆసుపత్రిని నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమకొండ లోని 10 పడకల ఆసుపత్రి నుండి 30 పడకల వరకు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అభివృద్ధి పరచాడని. ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రి సైతం షబ్బీర్ అలీ మంజూరు చేయించాడని తెలిపారు. ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రి పై భాగంలో అదనపు గదులు నిర్మించే పనులు వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. 50 పడకల ఆసుపత్రికి సరిపడే సిబ్బందిని సైతం భర్తీ చేయాలని మంత్రి సీతక్కకు, ఎంపీ సురేష్ హెడ్కర్ కు, షబ్బీర్ అలీకి వినతి పత్రాలు సమర్పించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి. పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు. శంకర్ రెడ్డి. నయీమ్, నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న వలిగొండలో జరుగు టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత సమావేశమును జయప్రదంచేయండి

తెలంగాణ పత్రికా వలిగొండ మండలం నవంబర్ 20.

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF)యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం డిసెంబర్ 14న సాయి గణేష ఫంక్షన్ హాల్,మెయిన్ రోడ్ వలిగొండ నందు నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈ సమావేశములలో ప్రభుత్వ విద్యా రంగము మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఈ సమావేశాల్లో చర్చిస్తామని, వాటి పరిష్కార మార్గాలకు సంబంధించిన



భవిష్యత్తు కర్తవ్యాలుగా నిర్ణయించుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.అనిత, ఎన్.వెంకటేశ్వర్లు, కే. వెంకటయ్య,అంబటి శ్రీనివాసు,ఈ. శ్రీనివాస్ రెడ్డి, సైదారెడ్డి, డి సుమీల, ఎల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్: ఈదుల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ముత్యాలు కో -చైర్మన్స్: ఎస్ అనిత సైదా రెడ్డి,కోశాధికారి ఎన్. వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు: కె.వెంకటయ్య, అంబటి శ్రీనివాస్,సుమీల, క్రిష్ణవేణి మిగిలిన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

-రాష్ట్ర మంత్రి సీతక్క

కామారెడ్డి , నవంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

గ్రంథాలయాలు గా రాష్ట్రమంత్రి సీతక్క అభిమానించారుతెలంగాణలో 58వ గ్రంథాలయ వారోత్సవాల్ల ముగింపు కార్యక్రమంలో గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ముఖ్య అతిథులుగా రాష్ట్రమంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ తెలంగాణలో గ్రంథాలయ వారోత్సవాల సమయంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.బాలల నృత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలు. గ్రంథాలయాల్లో చదువుకున్న విద్యార్థులకు చాలా మట్టుకు ఉద్యోగాలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం 75 వేల ఉద్యోగాలు ఇచ్చాం అందులో ఎక్కువ శాతం



గ్రంథాలయాల్లో చదువుకున్న వారికే వచ్చాయి. గత ప్రభుత్వంలో పాలకులు నోటిఫికేషన్ ఇవ్వడం రద్దు కావడం జరిగింది. కానీ మన ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని నోటిఫికేషన్లు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. రానున్న రోజుల్లో 15 వేల అంగన్వాడి ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి నోచుకోలేక గ్రంథాలయాలు పాడుబడ్డ భవనాలుగా మారాయి. ఆనాడు కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘాల



ఆధ్వర్యంలో గ్రంథాలయాల్లో వసతుల లేమి తీర్చాలని తన సొంత డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది. ఈరోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గ్రంథాలయాలు మోడల్ గ్రంథాలయాలుగా మారాయి. గ్రంథాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది మరియు తన ఎస్డిఎఫ్ ఫండ్ నుండి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాను అన్నారు విద్యార్థులకు పుస్తకాల కొరత లేకుండా చూస్తామన్నారు.

## పేదవాడు గూడు కట్టేనా?

-ఆకాశన్నంటిన ఇసుక ధరలు

-ఇతర మండలాల ట్రాక్టర్లకు అనుమతులు ఇస్తున్న రెవెన్యూ అధికారులు

-ప్రశ్నించిన బిజెపి మండల అధ్యక్షుడు సౌల్లా క్రాంతికుమార్

ముస్తాబాద్ నవంబర్ 20(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ఉచితంగా అందించే ఇసుక ముస్తాబాద్ మండలంలో మాత్రం ఆకాశాన్నంటే విధంగా ఉన్నాయని, సామాన్యుడికి ఇందిరమ్మ ఇళ్ల పేరిట అధిక దోపిడీ చేస్తూ పేదవాడికి 6000 రూపాయలకు ఇసుక అందిస్తే ఇల్లు ఎలా కట్టుకుంటాడని ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు సౌల క్రాంతికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇసుక దోపిడిని ఆపేందుకు సామాన్యులకు సరసమైన ధరలకే స్థానిక మండలానికి అందించాలని అవునూర్ బ్రిడ్జి వద్దకు చేరుకొని అక్కడ జరిగే అన్యాయాన్ని ప్రశ్నించారు.అంతర మండలాలకు ఇసుక పర్మిషన్ ఎలా ఇస్తారు?అసలైన



ఇందిరమ్మ ఇళ్ల బాధితులకు మాత్రమే ఇసుక అందడం లేదని వేరే వాళ్ళకి చేరుతుందని బిజెపి నాయకులు ప్రశ్నించడంతో ట్రాక్టర్ ఇసుక ఖాళీ చేసి పొలాల నుంచి తప్పించుకోని వెళ్లాయి.అక్కడికి చేరుకున్న తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్,ప్రధాన కార్యదర్శి బుచ్చెల్లి మహేశ్వరి,ఉపాధ్యక్షులు చికోటి మహేష్,సీనియర్ నాయకులు మీసా శంకర్,మహేష్,గణేష్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో బహుమతి ప్రధానం, వారోత్సవాల ముగింపు

సంగారెడ్డి నవంబర్ 20(తెలంగాణ పత్రిక) ప్రతినిధి

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ.అంజయ్య మరియు కార్యదర్శి శ్రీమతి.సి.వసుంధర గారి అధ్వర్యంలో నేడు "గ్రంథాలయంలో బహుమతి ప్రధానం, వారోత్సవాల ముగింపు" నిర్వహించడం జరిగింది. ఈరోజు గ్రంథాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు బి.సి.సంక్షేమ శాఖ అధికారి బి.జగదీశ్, రిటైర్డ్ మండల విద్యాధికారి అంజయ్య, బి.వి.యం. పాఠశాల కరేస్పొండెంట్ లింగా గౌడ్, మరియు బాలుర పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ, రాజకుమార్, బహుమతులు అందజేశారు. పోటీలలో సాహితీ పాఠశాల,కరుణ



పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల,బాలుర ఉన్నత పాఠశాల,గాంధీ శతాబ్ది ఉన్నత పాఠశాల మరియు కళాశాల వారు బహుమతులు అందుకున్నారు. ఈరోజు మన గ్రంథాలయానికి మహ్మద్ షరీఫ్ ఉపాధ్యాయుడు గ్రంథాలయానికి "పద్య మంజూష, గురుదేవోభవ,నీరాజనం,మన షరీఫ్, వంటి తన స్వీయ రచన పుస్తకాలను బహూకరించడం జరిగింది. ఈరోజు ముగింపు కార్యక్రమంలో గాంధీ శతాబ్ది ఉన్నత పాఠశాల విద్యార్థినులు దేశభక్తీ



పాటతో నృత్య ప్రదర్శన చేశారు. ముగింపు కార్యక్రమంలో అన్ని పాఠశాల,కళాశాల, బాలబాలికలకు ప్రశంశ పత్రముతో సహా బహుమతి ప్రధానం చేసి చివరిగా జనగణమన గీతాలాపనతో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ముగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.మరియు విద్యార్థిని,విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గోన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.